


https://prajakalam.com

RNI No.TELTEL/2010/33275

# ప్రజా కలం

PRAJA KALAM Telugu Daily తెలుగు దినపత్రిక








సోమవారం | 29-01- 2024 | సంపుటి: 14 ,సంచిక: 297, నిజామాబాద్ పేజీలు : 12, వెల : 3/- | ◆ ఎడిటర్: కలకొండ రామకృష్ణ ◆

Circulated to Hyderabad,Ranagareddy,Nizamabad, Warangal, Mulugu, Shadnagar, Yadadri, Nalgonda, karimnagar, khammam, Medak, Sangareddy, Siddipet, Medchal, Jagityal,Vemulawada


# పెట్రేగి పోతున్నా మట్టి మాఫియా

## -ఆగని అక్రమ మట్టి దందా....

## - కలెక్టర్ ,తహసిల్దార్, ఆదేశాలు బేఖాతార్...









ప్రజాకలం ప్రతినిధి ఎటపాక జనవరి 28 :

అల్లూరి సీతారామరాజు జిల్లా,ఎటపాక మండలంలో గల పిచ్చుకలపాడు గుండు వారి గూడెం సమీపంలో ఓ వ్యక్తి పొలంలో ప్రభుత్వ అనుమతులు లేకుండా జెసిబి మిషన్, 200 మిషన్, ద్వారా ప్రతిరోజు అర్ధ రాత్రి సమయంలో అక్రమంగా మట్టిని తవ్వుతూ ఆ మట్టిని సమీపంలో ఉన్న భద్రాచలం, రాజుపేట కాలనీలో అమ్ముకుంటు అక్రమ మట్టి దందాకు తెరలేపారు.

ఒక్క దెబ్బకు రెండు పిట్టలు.......

సాగు చేసే ఈ భూమిలో మట్టి వ్యాపారం వల్ల సదరు పొలం కలిగిన వ్యక్తికి లాభమేమిటి..?

ఒక్క నిమిషం ఆగండి అదే మీకు వివరిస్తాం.

సదరు భూమి గల వ్యక్తి వ్యవసాయ పనులు చేస్తూ రాజకీయ పార్టీ అండదండలతో రాజకీయంగా ఎదిగాడు, తనకున్న పలుకుబడితో పోడు భూములను సైతం పట్టా భూమిగా మార్చుకున్నాడు,కొంత వ్యవసాయం చేస్తూ మరికొన్ని భూములలో చేపల చెరువు సాగును ప్రారంభించాడు, సుమారు మూడు నాలుగు చేపల చెరువులను సాగుగా చేస్తున్నాడు. చేపల వ్యాపారం ద్వారా తన వ్యాపార సామ్రాజ్యాన్ని లాభాల బాటలో కొనసాగిస్తు రాజకీయ పలుకుబడిలతో విస్తరించాడు. ఈ సమయంలోనే ఈ మట్టి మాఫియా సదరు భూమి గల వ్యక్తికి పరిచయమయ్యారు, మా దగ్గర జెసిబి , 200 మిషన్లు, టిప్పర్లు ఉన్నాయి , వీటి ద్వారా మనం మట్టి వ్యాపారం చేయవచ్చు అని చెప్పారు, ఇదే అదునుగా భావించిన సదరు పొలం గల వ్యక్తి తనకు మిగిలిన పొలంలో మట్టిని తవ్వితే ఆ పొలం కూడా చెరువుగా మారుతుందనే ఉద్దేశంతో ఈ మట్టి మాఫియాను తన వ్యాపారంలో భాగస్వామ్యాన్ని ఇచ్చి కలుపుకున్నాడు. సుమారుగా ఐదు నెలల నుంచి ఈ తతంగం జరుగుతూనే ఉంది, ఇది గమనించిన ఆ గ్రామస్తులు గతంలో తహసిల్దార్ కు ఫిర్యాదు చేసినారు. తాసిల్దార్ ఈ చేపల చెరువు యజమానిని ను పిలిపించి అక్రమ మట్టి విషయమై మందలించడం జరిగింది. ఈ చేపల చెరువు యజమాని వెనువెంటనే రాజకీయ పలుకుబడిన ఉపయోగించి స్థానిక తాసిల్దార్ కు రాజకీయ ఒత్తిడినీ చూపించారు. అయినప్పటికీ ఈ అక్రమ మట్టి వ్యాపారం దందా ను ప్రోత్సహిస్తూ ఈ విధంగా ఒక దెబ్బకు రెండు పిట్టల్లాగా ఈ వ్యాపారాన్ని కొనసాగిస్తూ ఉన్నాడు. ఏజెన్సీ ప్రాంతంలో ఇసుకను మట్టిని తోలుటకు ప్రభుత్వం వారు ఎటువంటి అనుమతులు ఉండవు, ఇదే అదునుగా గమనించిన ఈ మట్టి మాఫియా, మట్టి ఇసుక , ప్రజల అవసరాన్ని గుర్తించి ఈ అక్రమ మట్టి దందా ద్వారా ప్రజల దగ్గర అధిక డబ్బులు వసూలు చేస్తున్నారు,

-కష్టపడకుండా ఎలా సంపాదించాలో వీరిని చూసి నేర్చుకోవాల్సిందే...

కొందరు ఈజీ మార్గాల్లో ఆదాయం అందుకోవాలని ఆరాటపడుతున్నారు ఇలాంటి వారిలో ఈ మట్టి ఇసుక మాఫియా మొదటి స్థానంలో ఉ ఒదంటానికి ఎటువంటి అతియో శక్తి లేదు. రెండు రాష్ట్రాల సరిహద్దులు అయినప్పటికీ, రాత్రులు రెవిన్యూ పోలీస్ వారు ఎటువంటి సోదాలు లు నిర్వహించకపోవడం వీరికి కలిసి వచ్చిన కాలమే అని చెప్పాలి. రెవిన్యూ మరియు పోలీస్ శాఖ వారు ఎన్ని మార్లు హెచ్చరించినా, మీడియాలో పత్రికల ద్వారా ప్రజలకు సమాచారాన్ని వెల్లడించిన, మమ్మల్ని ఎవరు ఏమి చేయలేరు అన్న ధీమా వీరిలో పెరిగిపోయింది. వీరి ఆగడాలు అదుపు లేకుండా పెట్రేగిపోతున్నాయి. ఏజెన్సీ లో ఉన్న పి చట్టాలను ,గ్రీన్ ట్రిబ్యునల్ నిబంధనలను, తుంగలో తొక్కి మట్టి ఇసుక తవ్వకాలు సాగిస్తూ రూ.లక్షలు దండుకుంటున్నారు. అధికార యంత్రాంగం కన్ను కప్పి రాత్రికి రాత్రే మట్టి, ఇసుక, ఇతర ప్రాంతాలకు తరలిస్తున్నారు. ఈ దందాపై అధికార యంత్రాంగానికి పూర్తిస్థాయిలో సమాచారం ఉన్న వారు ఉదాసీనంగా వ్యవహరిస్తున్నారు. రెవెన్యూ మరియు పోలీస్ సిబ్బంది చూసి చూడనట్లు వదిలేయడంవల్లే మట్టి ఇసుక దందా జోరుగా సాగుతుంది. ఇది ఇలా ఉంటే అక్రమ మట్టి ఇసుక తవ్వకాల వల్ల స్థానికంగా భూగర్భ జలాలు అడుగంటి పోతున్నాయి భూగర్భ జలాలు తగ్గిపోవడంతో సాగు మరియు త్రాగునీరు సమస్యలు ఏర్పడే ప్రమాదం ఉందని ప్రజలు అభిప్రాయపడుతున్నారు. రెవెన్యూ మరియు పోలీసు అధికార యంత్రాంగం ఈ మట్టి మాఫియా పై పూర్తిస్థాయిలో చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.



## ఫిబ్రవరి 2న ఇంద్రవెల్లికి రేవంత్..

ఆదిలాబాద్: ఫిబ్రవరి 2న ఇంద్రవెల్లికి సీఎం రేవంత్ రెడ్డి వెళ్లనున్నారు. ఇంద్రవెల్లి నుంచే పార్లమెంట్ ఎన్నికల శంఖారావాన్ని ప్రారంభించనున్నారు. రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి అయ్యాక తొలి సభ కావడంతో సర్వత్రా ఆసక్తి నెలకొంది. సభ నేపథ్యంలో ఇవాళ హైదరాబాద్‌లో ఇన్‌చార్జి మంత్రి సీతక్క, జిల్లా నేతలతో రేవంత్ రెడ్డి సమావేశం కానున్నారు. ఆదిలాబాద్ జిల్లా ఇంద్రవెల్లిలో రేవంత్ రెడ్డి తొలి సభ జరగనుంది. గతంలో పీసీసీ అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టగానే ఇంద్రవెల్లిలో భారీ సభ నిర్వహించిన ఆయన సీఎం అయిన తర్వాత కూడా తొలి సభను అక్కడే నిర్వహించబోతున్నారు. ఇంద్రవెల్లి అమరుల స్మారక స్మృతి వనానికి శంఖుస్థాపన చేయనున్నారు. ఈ మేరకు ఏర్పాట్లు చేయాలని ఆదిలాబాద్ నేతలకు సూచన చేశారు.

# చేతన ఫౌండేషన్ సేవలు వెలకట్టలేనివి

## -పంచాయతీ రాజ్ స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి సీతక్క




**ములుగు జిల్లా ప్రతినిధి ,జనవరి 28 ,ప్రజాకలం:-**

చేతన ఫౌండేషన్ ఆధ్వర్యంలో కృత్రిమ పాదాలకు కొలతల శిబిరాన్ని ఆదివారం రోజున ములుగు జిల్లా కేంద్రం లోని డీఆర్ఎల్ ఫంక్షనల్ లో నిర్వహించడం జరిగింది.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర స్త్రీ, శిశు సంక్షేమ, పంచాయతీ రాజ్, రూరల్ డెవలప్మెంట్ మంత్రి ధనసరి సీతక్క హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ గత నాలుగు సంవత్సరాలుగా చేతన ఫౌండేషన్ ఆధ్వర్యంలో తమ నియోజకవర్గం లో అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించారని తెలిపారు. గతంలో కరోనా సమయం లో నిత్యావసర వస్తువులు, ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు సుమారు 15వేల నోటు పుస్తకాలు, గోదావరి నదికి వరదలు సమయంలో దుప్పట్లు, దుస్తులు పంపిణీ చేశారని తెలిపారు. ఈ శిబిరం కు వరంగల్ మహబూబ్ నగర్, జగిత్యాల, కరీంనగర్, సిద్ధిపేట, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలకు సంబంధించిన వారు కృతిమ పాదాల కోసం వచ్చారు. ఈ కృత్రిమ పాదాలకు మార్చి 17 తేదీన పంపిణీ చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ డాక్టర్.శ్రీజ, అసిస్టెంట్ ప్రాజెక్టు డైరెక్టర్ ప్రేమ లత, చేతన ఫౌండేషన్ సభ్యులు దొడ్డా.సీతారామయ్య, ముత్తినేని. సురేష్, భూక్యా. సత్తు లాల్, చంద్రకాని. నవీన్, షేక్.రషీద్, దొడ్డపనేని. సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాకలం క్యాలెండర్ ని ఆవిష్కరించిన ఆప్కార్ సి ఐ స్వరూప

## -ప్రజాకలం దినపత్రిక వార్త సందేశాలని మెచ్చుకున్న వర్ధన్నపేట ఆప్కార్ సి ఐ స్వరూప.



**(వరంగల్/వర్ధన్నపేట) జనవరి 28 ప్రజాకలం ప్రతినిది:**

వరంగల్ జిల్లా వర్ధన్నపేట పట్టణ కేంద్రంలోని ఆప్కార్ ఆఫీస్ లో సిఐగా విధి నిర్వహణలు నిర్వహిస్తున్న సిఐ స్వరూప ప్రజా కలం దినపత్రిక ని వారి సిబ్బందితో కలిసి ఆఫీస్ లో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ప్రజా కలం దినపత్రికని ఉద్దేశించి సిఐ స్వరూప మాట్లాడుతూ, అనుక్షణం ప్రజా సంక్షేమమే ధ్యేయంగా రోజులో 24 X 7 లో అనుక్షణం నిమగ్నమై మంచి వార్తా విశేషాలను ప్రజలకి అందిస్తున్న ప్రజా కలం దినపత్రిక కి ఈ యొక్క దినపత్రికలలో పని చేస్తున్న రిపోర్టర్లకి సమాజంలోని ప్రతి ఒక్కరికి మీరు ప్రజలు సామాజిక కార్యకర్తలకు వెన్నుదన్నుగా నిలుస్తారని తన ఆషాభావాని వ్యక్తంపరిచారు. ఈ విధంగానే మీరు సైతం ఏ ఒక్కరి యొక్క రాజకీయ నాయకులు అయిన అధికారులైన ఎవరి ప్రలోభాలకు తలోగ్గకుండా అనుక్షణం ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పనిచేయాలని కోరిన అప్కార్ సీఐ స్వరూప.

# గోదారంగనాథ కల్యాణోత్సవంలో మంత్రి దామోదర



జోగిపేట: ఆందోల్‌గ్రామంలోని శ్రీ రంగనాథ స్వామి ఆలయంలో గోదారంగనాథ స్వామి కల్యాణ మహోత్సవం ఆదివారం ఘనంగా జరిగింది. కల్యాణోత్సవానికి వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహా ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా స్వామివారి టెంకాయ వేలం నిర్వహించగా రూ. 10,116 కు దక్కించుకున్నారు. అనంతరం భక్తుల కోరిక మేరకు శ్రీ రంగనాథ స్వామి జాతర నూతన రథం కోసం రూ. 15 లక్షల విరాళం ప్రకటించారు. ముందుగా రూ. 2 లక్షలు అందజేశారు. అనంతరం జోగిపేటలోని మల్లన్న గుడిలో జరిగిన స్వామివారి కల్యాణోత్సవానికి హాజరయ్యారు. కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ఎక్స్ ట్రేడ్? కార్పొరేషన్ ఛైర్మన్ మఠం భిక్షపతి, తెలంగాణ రాష్ట్ర మాజీ మార్కెఫెడ్ డైరెక్టర్ జగన్మోహన్ రెడ్డి, ఆందోల్ జోగిపేట మున్సిపల్ ఛైర్మన్ గూడెం మల్లయ్య , జోగిపేట మాజీ మార్కెట్ కమిటీ ఛైర్మన్ డీబీ నాగభూషణం, ఆందోల్ మాజీ జడ్పీటీసీ నవాబు గారి భూమయ్య, కౌన్సిలర్ పిట్ల లక్ష్మణ్ పాల్గొన్నారు






# రెవెన్యూ శాఖలో ప్రమోషన్స్ కల్పించాలి

ముషీరాబాద్: రెవెన్యూ శాఖలో ప్రమోషన్స్ లేక ఉద్యోగులు ఆందోళనకు గురవుతున్నారని రాష్ట్ర రెవెన్యూ ఎంప్లాయిస్ నాన్ గెజిటెడ్ అసోసియేషన్ పేర్కొంది. ఆదివారం ఇందిరా పార్కులో అసోసియేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు కొండమల్ల రవి అధ్యక్షతన రాష్ట్ర సమావేశం జరిగింది. నూతన కమిటీని ఎన్నుకున్నారు. 'కమిటీ అధ్యక్షుడిగా కొండమల్ల రవి, గౌరవాధ్యక్షుడిగా శేఖర్, ఉపాధ్యక్షుడిగాకాసార్ల శ్రీనివాసరావు ఎన్నికయ్యారు. అధ్యక్షుడు రవి మాట్లాడుతూ.. రెవెన్యూ శాఖలో ఉన్న సమస్యలను పరిష్కరించి ప్రమోషన్లు కల్పించాలని కోరారు. వీఆర్ఏలు లేనందున ఆర్ఐలకు పనిభారం ఎక్కువైందన్నారు.



# కెసిఆర్ తోనే గజ్వేల్ అభివృద్ధి జరిగింది





గజ్వేల్ :28 జనవరి 2024 ( ప్రజా కలం ప్రతినిధి )

గజ్వేల్ నియోజకవర్గం లోని అన్ని గ్రామాల సర్పంచులను మరియు ఉపసర్పంచ్ లను గజ్వేల్ లోని శోభ గార్డెన్లో మాజీ అటవీ అభివృద్ధి సంస్థ చైర్మన్ వంటేరు ప్రతాప్ రెడ్డి ఆధ్వర్యంలో గజ్వేల్ నియోజకవర్గం సర్పంచులకు మరియు ఉపసర్పంచులకు శాలువాలతో సత్కరించి సన్మానం చేసిన వంటేరు ప్రతాపరెడ్డి. ఈ సందర్భంగా వంటేరు ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ గజ్వేల్ నియోజకవర్గంలో సర్పంచులు మరియు ఉపసర్పంచును గడిచిన ఐదేళ్లలో గ్రామాలను మాజీ ముఖ్యమంత్రివర్యులు కల్వకుంట్ల చంద్రశేఖర రావు మరియు మాజీ మంత్రివర్యులు తన్నీరు హరీష్ రావు సహకారంతో సర్పంచులు మరియు ఉపసర్పంచులు గ్రామాలను అన్ని విధాలుగా అభివృద్ధి చేసి తమ ఉత్తమమైన సేవను గ్రామాలను అందించిన ఘనత సర్పంచులదని కొనియాడుతూ అభినందించారు, సర్పంచులు కరోనా కష్టకాలంలో సైతం కరోనా మహమ్మారిని తరిమికొడుతూ గ్రామాలను ప్రజలకు సేవ చేసిన ఘనత సర్పంచులదని అన్నారు, గజ్వేల్ నియోజకవర్గం మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు సహకారంతో అన్ని రంగాలలో అన్ని హంగులతో అభివృద్ధి సంక్షేమం జరిగిందన్నారు, గ్రామాలను అన్ని విధాలుగా అభివృద్ధి చేసిన సర్పంచులకు ప్రత్యేకమైన ధన్యవాదాలు కృతజ్ఞతలు తెలిపిన వంటేరు ప్రతాప్ రెడ్డి. గజ్వేల్ నియోజకవర్గం లో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కొండపోచమ్మ సాగర్ మల్లన్న సాగర్ అగ్రికల్చర్ యూనివర్సిటీ ఫారెస్ట్ కళాశాల ఎడ్యుకేషన్ హబ్ అన్ని రకాల సమీకృత పరిపాలన భవనాలు కుల సంఘాల భవనాలు నూతన గ్రామపంచాయతీలు ప్రతి ఇంటికి త్రాగునీరు ప్రతి ఎకరానికి సాగునీరు 24 గంటలు ఉచిత కరెంటు రైతుబంధు రైతు బీమా లాంటి ఎన్నో రకాల సంక్షేమ ఫలాలను గత ప్రభుత్వం అవినీతి లేకుండా గడపగడపకు అందించిన ఘనత కెసిఆర్ ది అన్నారు.

సర్పంచులు కూడా తమ వంతు పూర్తి సమయం గ్రామాలలో కేటాయించుతూ గ్రామాలను కెసిఆర్ చెప్పిన విధంగా అభివృద్ధి చేసుకోవడం జరిగిందన్నారు, గ్రామాల అభివృద్ధిలో సర్పంచుల పాత్ర చాలా కీలకమైంది అన్నారు, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం 420 హామీలను అమలు చేయడంలో విఫలమవుతుందన్నారు, గత 60 రోజులు గడిచిన ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారెంటీలు ఇప్పటివరకు అమలు కావడం లేదని చెప్పారు, కేవలం కాంగ్రెస్ ప్రభుత్వం మాటలతో గారడీలతో పబ్బం గడుపుతుందన్నారు, ప్రజలు కేసీఆర్ వైపు చూస్తున్నారన్నారు, కాంగ్రెస్ ప్రభుత్వం మాటలు చెప్పినందుకు తేలికగా చేతలలో లేదని విమర్శించారు, కాంగ్రెస్ పార్టీ అంటేనే స్కామ్ లో స్కీముల పార్టీ అని ఎద్దేవా చేశారు, గజ్వేల్ నియోజకవర్గం లో నియోజకవర్గ అభివృద్ధికి ఉన్న నిధులను కాంగ్రెస్ అధిష్టానం వెనక్కి తీసుకొని గజ్వేల్ అభివృద్ధికి అడ్డుపడుతుందని మండిపడ్డారు, లోకల్ కాంగ్రెస్ నాయకులు పదవుల కోసం పాకులాడుతున్నారని ఎద్దేవా చేశారు, ప్రజల కోసం పనిచేసిన నాయకుడు ప్రజల సేవ కోసం పని చేసిన నాయకుడు కేసీఆర్ అన్నారు, కేవలం పదవులను కాపాడుకోవడం కాదు మాత్రమే కాంగ్రెస్ కల్లబొల్లి మాటలతో అబద్ధపు గ్యారెంటీలతో పబ్బం గడుపుతుందని విమర్శించారు, కాబోయే పార్లమెంట్ ఎన్నికలలో అత్యధిక మెజారిటీతో బిఆర్ఎస్ పార్టీని గెలిపించాలన్నారు, రాబోయే పార్లమెంట్ ఎన్నికలలో ఓటుతో కాంగ్రెస్ పార్టీకి బుద్ధి చెప్పాలని ప్రజలను కోరారు, సర్ సర్పంచులు ఉప సర్పంచ్లు బి ఆర్ ఎస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఆరు గ్యారెంటీ ల పైన అడుగడుగునా కాంగ్రెస్ నాయకులను ప్రశ్నించాలన్నారు, సర్పంచుల ఉప సర్పంచ్ల సభను విజయవంతం చేసిన సర్పంచులకు ఉపసర్పంచులకు ప్రత్యేకమైన ధన్యవాదాలు కృతజ్ఞతలు తెలిపిన వంటేరు ప్రతాపరెడ్డి ఈ కార్యక్రమంలో ఉమ్మడి మెదక్ జిల్లా డీసీసీబీ చైర్మన్ చిట్టి దేవేందర్ రెడ్డి, మాజీ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ మడుపు భూమ్ రెడ్డి, గజ్వేల్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్ 9 మండలాల జెడ్పిటిసిలు ఎంపీపీలు పిఏసిఎస్ చైర్మన్ లు ఆత్మ కమిటీ చైర్మన్ లు మార్కెట్ కమిటీ చైర్మన్ లు సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు ఎంపీటీసీల పోరం అధ్యక్షులు సర్పంచులు ఉపసర్పంచులు బి ఆర్ ఎస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షులు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



# కామెడీ వీరారెడ్డి కి నివాళులర్పించిన నాయకులు

## కళాశాలలో 23వ వార్షికోత్సవం

## కామెడీ వీరారెడ్డి చేసిన సేవలను కొనియాడిన నేతలు.

శామీర్ పేట్: జనవరి 28 (ప్రజా కలం ప్రతినిధి) మేడ్చల్ జిల్లా మూడుచింతల పల్లి మండలం లోని కామిడీ వీరారెడ్డి వర్ధంతి సందర్భంగా గ్రామంలోని వీరారెడ్డి విగ్రహానికి పూల మాల వేసి ఘన నివాళ్లు అర్పించారు. అనంతరం శ్రీ బాలాజీ వెంకటేశ్వర స్వామి కళాశాలలో కామిడీ వీరరెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి అదనంగా నిర్మించిన గదులను ప్రారంభించారు. కాలేజీ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన శ్రీ సరస్వతి మాత విగ్రహాన్ని ఆవిష్కరించారు. కేశవరం శ్రీ బాలాజీ వెంకటేశ్వర స్వామి జూనియర్ కళాశాలలో 23వ వార్షికోత్సవం ఘనంగా నిర్వహించారు. అనంతరం కళాశాలలో విద్యార్థులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ తిరుపతి బోర్డు మెంబర్ గా కామెడీ వీరారెడ్డి పనిచేసేటప్పుడు రంగారెడ్డి జిల్లాలో ఉన్న ఆలయాలను ఎంతో అభివృద్ధి తీసుకెళ్లారని తెలిపారు. కేశవరంలో సొంత నిధులతో గ్రామాలలో ఉన్న యువకులు, యువత ఉన్నత చదువులు చదువుకోవాలని కళాశాల ఏర్పాటు చేశారన్నారు. మూడు చింతలపల్లి గ్రామంలో ఆలయ అభివృద్ధి, ప్రభుత్వ హస్పత్రిని తీసుకురావడం వంటి చాలా పనులు చేశారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో శ్రీ బాలాజీ వెంకటేశ్వర స్వామి జూనియర్ కళాశాల ట్రస్ట్ చైర్మన్ కామెడీ మధుసూదన్ రెడ్డి, ఎంపీపీ హారిక మురళి గౌడ్, కీసరగుట్ట శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయ చైర్మన్ తాటకం రమేష్ శర్మ, మూడు చింతలపల్లి సర్పంచ్ జాం రవి, ఎంపీటీసీలు నాగరాజు, గోనె హనుమంత్ రెడ్డి, మూడు చింతలపల్లి మాజీ సర్పంచ్ వంగ లక్ష్మారెడ్డి, మూడు చింతలపల్లి ఉపసర్పంచ్ వెంకటరమణారెడ్డి, హరి మోహన్ రెడ్డి, కామెడీ వీరారెడ్డి కుటుంబ సభ్యులు, వార్డు సభ్యులు, నాయకులు, ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.




## వి హెచ్ పి ఎస్ నాయకుడు వినయ్ కి

# జాతీయ సేవా రత్న అవార్డు




మల్కాజిగిరి,జనవరి28, (ప్రజా కలం ప్రతినిధి)

అభిలాష హెల్పింగ్ హాండ్స్ ఆర్గనైజేషన్ జాతీయ కమిటీ వారు వివిధ రాష్ట్రాల్లో వివిధ రంగాలలో సేవలు చేస్తున్న వారికి గుర్తించి సేవా రత్న అవార్డులను అందజేస్తున్నారని అందులో భాగంగా వికలాంగుల హక్కుల నాయకుడు అయిన నాకు వారు అవార్డును అందజేయడం ఎంతో బాధ్యతను పెంచిందని వికలాంగుల హక్కుల పోరాట సమితి మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అధ్యక్షులు వినయ్ తెలిపారు. అభిలాష హెల్పింగ్ ఆర్గనైజేషన్ జాతీయ కమిటీ వారు రవీంద్రభారతిలో అవార్డుతో నా కుటుంబంతోపాటు సత్కరించారని నేను గతంలో వికలాంగుల కోసం,వారి సమస్యల పైన,అందించిన సేవలకు ఈ అవార్డు ఇవ్వడం వికలాంగుల సమస్యల పైన వారి సేవ చేయడంలో మరింత బాధ్యతను పెంచిందని ఆర్గనైజేషన్ వారు నన్ను అభినందించడం మనసుకు తృప్తిని కలిగించిందని వినయ్ తెలిపారు. సినీనటి పూర్ణిమ దైవజ్ఞ శర్మ ,ఆర్గనైజేషన్ చైర్మన్ సరోజమ్మ ల చేతుల మీదుగా ఈ అవార్డును అందుకున్నట్లు వారు పేర్కొన్నారు.

# గెలుపు ఓటములు సమానంగా స్వీకరించాలి- ముత్యాల సునీల్ కుమార్



కమ్మర్ పల్లి :(ప్రజా కలం ప్రతినిధి) జనవరి 28

క్రీడల్లో గెలుపొందిన వారు ఓటమి చెందినవారు మళ్లీ గెలుపొందే అవకాశం ఉందని గెలుపు ఓటములు సమానంగా స్వీకరించాలని బాల్కొండ నియోజకవర్గం కాంగ్రెస్ నాయకులు ముత్యాల సునీల్ అన్నారు. నిజామాబాద్ జిల్లా కమ్మర్ పల్లి మండల కేంద్రంలో గత నాలుగు రోజులుగా జరుగుతున్నటువంటి రాష్ట్రస్థాయి బ్యాట్మెంటన్ పోటీలలో ముగింపు ఉత్సవానికి ముఖ్యఅతిథిగా ఆదివారం రోజు వచ్చేసి క్రీడాకారులను ఉద్దేశిస్తూ అన్నారు. ఈ పోటీలు కమ్మర్ పల్లి మండల కేంద్రంలోని కే.బి.ఏ. ఇండోర్ స్టేడియం లో కమ్మర్ పల్లి బ్యాట్మెంటన్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరుగుతున్న స్టేట్ లెవెల్ బ్యాట్మెంటన్ టోర్నమెంట్ ముగింపు కార్యక్రమానికి హాజరై బహుమతుల ప్రధాన కార్యక్రమంలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ బాల్కొండ నియోజకవర్గ ఇంచార్జి ముత్యాల సునీల్ కుమార్ సమర్థవంతంగా క్రీడలను నిర్వహించిన కే.బి.ఏ అసోసియేషన్ ను ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# నా మొదటి నెల జీతంతో ఇల్లు కట్టిస్తా

## - మృతుని కుమార్తెకు ఉపాధి కల్పిస్తా - దివంగత కాంగ్రెస్ పార్టీ కార్యకర్త కుటుంబానికి ఎమ్మెల్యే మదన్మోహన్ రావు భరోసా




ఎల్లారెడ్డి (గాంధారి) జనవరి 28 ప్రజా కలం ప్రతినిధి : తనకు ఎమ్మెల్యేగా రాష్ట్ర ప్రభుత్వం నుండి వచ్చే మొదటి నెల జీతంతో ఇటీవల గుండెపోటుతో మృతి చెందిన ఓ కాంగ్రెస్ పార్టీ కార్యకర్త కుటుంబానికి ఇల్లు కట్టించి ఇస్తానని ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్మోహన్రావు భరోసా ఇచ్చారు. ఆదివారం నియోజకవర్గంలోని గాంధారి మండలం సర్వాపూర్ గ్రామానికి చెందిన దివంగత పార్టీ కార్యకర్త, కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు వెంకట్ కుటుంబ సభ్యులను ఆయన పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన వెంకట్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. గతంలో ఎమ్మెల్యే ఎన్నికల ప్రచారంలో భాగంగా మదన్మోహన్ తాను విజయం సాధిస్తే ప్రభుత్వం నుండి వచ్చే జీతం పేదవారికి ఖర్చు చేస్తానని హామీ ఇచ్చిన విషయం తెలిసిందే. ఇచ్చిన హామీ ప్రకారం మొదటి నెల జీతంతో నిరుపేద కార్యకర్త అయిన వెంకట్ కుటుంబానికి సొంతిల్లు నిర్మించి ఇస్తానని ఆయన ప్రకటించారు. అలాగే డిగ్రీ చదువుతున్న మృతుని కుమార్తె కు ఉపాధి కూడా కల్పిస్తానన్నారు. పార్టీ కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటానని, ఎల్లవేళలా వారికి అందుబాటులో ఉంటానని ఎమ్మెల్యే తెలిపారు. ఆయన వెంట పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

# క్రీడా ప్రాంగణంను ప్రారంభించిన ఎమ్మెల్యే మందుల సామేలు



అడ్డగుడూర్: జనవరి 28 (ప్రజాకలం ప్రతినిధి)

యాదాద్రి భువనగిరి జిల్లా తుంగతుర్తి నియోజకవర్గం అడ్డగూడూరు మండలం ధర్మారం గ్రామంలో క్రీడా ప్రాంగణాన్ని, సీసీ రోడ్లను ప్రారంభించిన తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేలు. తదనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ. తుంగతుర్తి నియోజకవర్గం లోని అన్ని గ్రామాలను సస్యాశ్యామలం చేయడమే తన లక్ష్యం అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు పోలేబోయిన లింగయ్య యాదవ్, గ్రామ సర్పంచ్ శీలం జ్యోతి, పంచాయతీ కార్యదర్శి,కాంగ్రెస్ నాయకులు గ్రామ పెద్దలు కార్యకర్తలు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



## టిఆర్ఎస్ పార్టీ సభ్యత్వ భీమా చెక్కు పంపిణి

వలిగొండ జనవరి 28 ప్రజాకలం:మండల పరిధిలోని ఏదుళ్లగూడెం గ్రామానికి చెందిన మునుకుంట్ల బాలశెట్టి గౌడ్ ఇటీవల మృతి చెందడంతో వారికి బిఆర్ఎస్ పార్టీ సభ్యత్వం కలిగి ఉండటంతో పార్టీ నుండి మంజూరైన 2 లక్షల భీమా చెక్కును ఆదివారం మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి బాధిత కుటుంబానికి అందజేశారు. అనంతరం శేఖర్ రెడ్డి నాతాళ్లగూడెం కు చెందిన యువత కు డ్రైవింగ్ లైసెన్స్ ఆయన స్వంత నిదులతో ఏర్పాటుచేసిన లర్నింగ్ లైసెన్స్ లు అందజేశారు. ఈ కార్యక్రమంలో కొంతం శ్రీనివాస్, మోటె నర్సింహా,బాలేశ్వర్, ఉద్దగిరి భాస్కర్,లింగస్వామి, సైదులు,భరత్,వీరమల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే అనిల్ కుమార్ రెడ్డిని కలిసిన నూతన ఎస్సై మహేందర్ లాల్



వలిగొండ జనవరి 28 ప్రజాకలం : మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ లో నూతనంగా విధులలో చేరిన ఎస్సై మహేందర్ లాల్ ఆదివారం భువనగిరి శాసన సభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డిని హైదరాబాద్ జూబ్లీహిల్స్ లోని ఆయన నివాసంలో మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

## నేహ్రూ యువకేంద్రం జిల్లా అడ్వైజర్ గా గండికోట హరి కృష్ణ



వలిగొండ జనవరి 28 ప్రజాకలం:మండల పరిధిలోని గొల్లపెల్లి గ్రామానికి చెందిన గండికోట హరికృష్ణను కేంద్ర ప్రభుత్వ క్రీడా యోజన మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించబడిన యూత్ ప్రోగ్రామ్ కు ఉమ్మడి నల్లగొండ జిల్లా అడ్వైజర్ గా నియమించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాపై నమ్మకంతో ఇచ్చిన బాధ్యతను కర్తవ్యంతో నిర్వహిస్తానని,నా నియామకానికి సహకరించిన పార్టీ పెద్దలకు కృతజ్ఞతలు తెలిపారు.

## ఆపూర్వ కలయిక...ఆనంద వేడుక

వలిగొండ జనవరి 28 ప్రజాకలం: మనకు తెలిసిన వ్యక్తి కొద్ది రోజుల తరువాత కనిపిస్తేనే ఎంతో ఆనందంగా పలకరించి మాట్లాడతాం. అదే 10 సంవత్సరాలు కలిసి చదువుకొని ఆ తర్వాత ఉన్నత చదువుల కోసం ఎవరి గమ్యంలో వారు వెళ్ళీ మళ్ళీ 20 ఏళ్ల తర్వాత ఒక్క చోట కలిసిన వారి ఫీలింగ్స్ ఎలా ఉంటాయో చెప్పనక్కర్లేదు. ఆత్మీయ సమ్మేళనంతో అందరూ ఒక్క చోట కలిస్తే ఇక ఆ ఆనందానికి అవదులుండవు..ఆదివారం రోజున వలిగొండ మండల పరిధిలోని మర్లపహడ్ గ్రామానికి చెందిన 100 మంది మహిళలు వివిధ వృత్తుల్లో దేశంలోని వివిధ ప్రాంతాల్లో స్థిరపడిన వీరంతా ఆదివారం రోజున కుటుంబ సభ్యులతో కలసి ఆత్మీయ సమ్మేళనం ఏర్పాటు చేసుకున్నారు. ఈ సందర్భంగా వారు చిన్ననాటి మధుర స్మృతులు,ఆటపట్టించిన సంగతులు,చిలిపి చేష్టలతో గడిపిన కాలాన్ని నెమరువేసుకున్నారు. పాఠశాల విద్యా అనంతరం ఏం చదివారు. ఎక్కడ స్థిరపడ్డారు. ఏం చేస్తున్నారు..కుటుంబ సభ్యుల వివరాలను తెలుసుకొని ఒకరినొకరు ఉదయం నుంచి సాయంత్రం వరకు ఆటపాటలతో సరదాగా గడిపారు. ప్రతి ఏట కుటుంబ సభ్యులతో కలిసి సమావేశమవ్వాలని, దీనితోపాటు సామాజిక సేవా కార్యక్రమాలు కూడా చేయాలని నిర్ణయించుకున్నారు. ఆ మధురమైన క్షణాలు. మళ్ళీ అవన్నీ గుర్తు చేసుకుంటూ ఇరవై ఏళ్ల తర్వాత కలుసుకుని ఆనందంగా గడిపారు. ఈ కార్యక్రమంలో కంది,కోమురెల్లి,కొలను,సప్పిడి వార్ల కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.



## వలస కార్మికుల మరణాలపై సిబిఐ విచారణ జరిపించాలి

### భవన నిర్మాణ కార్మికులకు లేబర్ కార్డులు ఇవ్వాలి

### -తెలంగాణ లేబర్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు శివరాజ్.



పెద్దపల్ల,జనవరి 28: (ప్రజాకలం జిల్లాప్రతినిధి) పెద్దపల్లి జిల్లాలో కార్మిక చట్టాలు అమలు కావడం లేదని,వివిధ పరిశ్రమల్లో పనిచేసే వలస కార్మికుల మరణాలపై సీబీఐ విచారణ జరపాలని తెలంగాణ లేబర్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు కుతాడి శివరాజ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తెలంగాణ లేబర్ యూనియన్ పెద్దపల్లి జిల్లా కార్మిక సదస్సును ఆదివారం ప్రెస్ క్లబ్ లో నిర్వహించారు. ఈ సదస్సులో పాల్గొన్న శివరాజ్ మాట్లాడుతూ జిల్లాలో వలస కార్మికుల హత్యలు,ఆత్మహత్యలు ఎక్కువయ్యాయని,వలస కార్మికులు పని చేసే చోట నిఘా పెట్టాలని అన్నారు. ఇతర రాష్ట్రాల నుంచి అంతి తక్కువ కూలీ రేట్లకు వలస కార్మికులను ఇక్కడికి తీసుకొచ్చి రాత్రి పగలు పనిచేయించుకుంటున్నారని ఆరోపించారు. ఇటుక బట్టీలు,రైస్ మిల్లుల్లో వలస కార్మికులతో బలవంతంగా పని చేయిస్తే పనులకు తట్టుకోలేక ఆత్మహత్యలు చేసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. స్థానిక కార్మికులకు ప్రభుత్వం ఉపాధి కల్పించాలని డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో ఆల్ ఇండియా కౌన్సిల్ ఆఫ్ హ్యూమన్ రైట్స్ జాతీయ అధ్యక్షురాలు డాక్టర్ జంగ అపర్ణ,ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడు అంగిడి కుమార్,తెలంగాణ లేబర్ యూనియన్ ఉమ్మడి కరీంనగర్,మంచిర్యాల జిల్లా అధ్యక్షులు కాశిపాక అజయ్,కారుకూరి శ్రీనివాస్,మాల పరిరక్షణ వేదిక ఉమ్మడి కరీంనగర్ అధ్యక్షులు జంగ సాగర్,రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా మహిళ విభాగం అధ్యక్షురాలు జగజంపుల లలిత,వెుగురం మీరియా,తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులను ప్రారంభించిన రాష్ట్ర ఐటీ,పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు



ఎలిగేడు,జనవరి 28:(ప్రజా కలం ప్రతినిధి)ఎలిగేడు మండలం సుల్తాన్ పూర్ గ్రామంలో రాష్ట్ర ఐటీ,పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు ఆదివారం పర్యటించి రైతు వేదిక, దుకాణ సముదాయం వంటి పలు అభివృద్ధి పనులను ప్రారంభించారు. ఆదివారం పెద్దపల్లి జిల్లాలో పర్యటించిన రాష్ట్ర ఐటీ,పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు ఎలిగేడు మండలం సుల్తాన్ పూర్ గ్రామంలో 22 లక్షలతో నిర్మించిన రైతు వేదిక,3.4 లక్షలతో నిర్మించిన సేంద్రియ ఎరువుల కేంద్రం,12.6 లక్షలతో నిర్మించిన వైకుంఠ దామం,20 లక్షలతో నిర్మించిన దుకాణాల సముదాయం,గ్రామంలో నిర్మించిన రీడింగ్ రూమ్ లను పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావు,ఎమ్మెల్సీ టి.భాను ప్రసాద్ రావు లతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఐటీ,పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు మాట్లాడుతూ,రైతు వేదికను వినియోగిస్తూ లాభదాయక పంటల సాగు వైపు రైతులను ప్రోత్సహించాలని,ఆయిల్ పామ్ సాగుపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించి,వాటి సాగు విస్తీర్ణం పెరిగేలా చూడాలని వ్యవసాయ అధికారిని ఆదేశించారు. సేంద్రియ ఎరువుల కేంద్రం ద్వారా ఉత్పత్తి చేసే ఎరువులను స్థానిక రైతులకు అందించాలని, రసాయన ఎరువులను అధికంగా వినియోగిస్తే వచ్చే నష్టాలను రైతులకు వివరించాలని మంత్రి తెలిపారు. గ్రామంలో ప్రతి ఒక్కరూ చదవాలని ఉద్దేశంతో పాఠకుల రీడింగ్ రూమ్ నిర్మించుకోవడం జరిగిందని,దీనిని పూర్తి స్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని మంత్రి సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణ శ్రీ,జిల్లా ఉపాధి అధికారి వై.తిరుపతి రావు,గ్రామ సర్పంచ్ అర్షనపల్లి వెంకటేశ్వర్ రావు,ఉప సర్పంచ్ ఆకుల హరీష్ గౌడ్,ఇతర ప్రజాప్రతినిధులు,జిల్లా వ్యవసాయ శాఖఅధికారి ఆదిరెడ్డి,సంభందిత అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా గంగాపుత్రుల ఆత్మీయ సమ్మేళనం


### గంగపుత్ర అభివృద్ధికి కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉంది..జువ్వాడి నర్సింగ్ రావు



మెట్ పల్లి,జనవరి28,(ప్రజాకలం ప్రతినిధి) కోరుట్ల నియోజకవర్గ గంగాపుత్రుల ఆత్మీయ సమ్మేళనం మెట్ పల్లి పట్టణము లోని నరేంద్ర గార్డెన్ లో ఘనంగా నిర్వహించారు. ఈ సమ్మేళనానికి ముఖ్య అతిథులుగా తెలంగాణ రాష్ట్ర గంగపుత్రుల ఐక్య రాష్ట్ర అధ్యక్షులు కావూరి వెంకటేష్ కోరుట్ల నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ జువ్వాడి నర్సింగ్ రావు సీనియర్ నాయకులు కొమిరెడ్డి కరం,జిల్లా డి.ఎఫ్.సి. ఎస్ చైర్మన్ పల్లికొండ ప్రవీణ్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. అనంతరం గంగపుత్ర రాష్ట్ర ఐక్య అధ్యక్షులు కావూరి వెంకటేష్ మాట్లాడుతూ నూతనంగా ఏర్పడ్డ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం గంగపుత్ర కు ఆర్థికంగా బలపడడానికి కృషి చేయాలని చెరువు ప్రమాదాలలో మరణించిన వారికి ఇన్సూరెన్స్ 50 సం, పైబడిన వారికి పింఛన్లు ఇవ్వాలని కోరారు. పల్లికొండ ప్రవీణ్ మాట్లాడుతూ జీఓ06 రద్దు అలాగే గంగపుత్రులకు నూతన వెహికల్స్ చెరువుల అభివృద్ధి ,ఉచిత చేపల బదులు నగదు ఇస్తే నాణ్యమైన చేపలు కొని చెరువులో పెంచుకుంటామని అలాగే కోరుట్ల నియోజకవర్గం లో చేపల పిల్లల ఉత్పత్తి కేంద్రం అలాగే ప్రతి గ్రామ సంఘ భవనాలకు, నియోజకవర్గంలో గంగపుత్ర శిక్షణ కేంద్రం ఏర్పాటు చేయాలని అన్నారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర సీనియర్ నాయకులు కోరుట్ల నియోజకవర్గ ఇన్చార్జి జువ్వాడి నర్సింగ్ రావు మాట్లాడుతూ గంగపుత్ర అభివృద్ధికి కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉందని ఇప్పుడు చెప్పిన డిమాండ్లను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తారని అలాగే ఎమ్మెల్యే లకు ఇచ్చే 10 కోట్ల రూపాయలు అభివృద్ధి పనులకు కేటాయించిన రూపాయలు మరో 10 కోట్లు నియోజకవర్గ ఇన్చార్జిలకు కేటాయించిన ముఖ్యమంత్రి కి కృతజ్ఞతలు తెలుపుతూ వాటిలో 10.కోట్ల నియోజకవర్గంలో పలు గంగపుత్ర కమిటీ కమిటీహాలకు సహాయం చేస్తానని నియోజకవర్గ సమస్యలు మన జిల్లా ఇన్చార్జి ఉత్తమ్ కుమార్ కు తెలియజేసి అన్ని సమస్యలు పరిష్కరిస్తారని అన్నారు .

ఈ కార్యక్రమంలో జిల్లా డి ఎఫ్ సి ఎస్ చైర్మన్ పల్లికొండ ప్రవీణ్, డైరెక్టర్స్ పర్రే శంకర్ రాజు ,ఎల్లా శ్రీనివాస్ ,పల్లికొండ భూమేష్, సముద్రాల రూప, శ్రీనివాస్, లచ్చయ్య , రాజయ్య ,గంగపుత్ర సర్పంచులు ఎంపిటిసిలు గంగపుత్రులు పాల్గొన్నారు

## పెద్దపల్లి కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థిగా శ్యామ్ కు మద్దతు



పెద్దపల్లి,జనవరి28:(ప్రజాకలం జిల్లాప్రతినిధి) రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో పెద్దపల్లి కాంగ్రెస్ అభ్యర్థిగా పెర్క శ్యామ్ ను ప్రకటిస్తే మద్దతుగా ఉంటామని తెలంగాణ గ్రామీణ వైద్యుల సంక్షేమ సంఘం పెద్దపల్లి జిల్లా నాయకులు ఆదివారం ప్రకటించారు. పెద్దపల్లి పార్లమెంట్ నాయకులు, టీపీసీసీ కార్యదర్శి పెర్క శ్యామ్ పెద్దపల్లి వైట్ హౌస్ లో తెలంగాణ గ్రామీణ వైద్యుల సంక్షేమ సంఘం పెద్దపల్లి జిల్లా నాయకులతో ఆదివారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామీణ వైద్యులు కార్యదర్శి పెర్క శ్యామ్ కు మద్దతు ప్రకటించారు. విద్యావంతుడు,స్థానికంగా ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేసే పెర్క శ్యామ్ కు పార్టీ అధిష్టానం అవకాశం కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమలో తెలంగాణ గ్రామీణ వైద్యుల సంక్షేమ సంఘం పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు గర్రెపెల్లి రాజేశం, జిల్లా కార్యనిర్వహణ అధ్యక్షులు ముస్తఫా, కోశాధికారి మంద భాస్కర్ యాదవ్,అధికార ప్రతినిధి చిప్పకుర్తి శంకర్,వైస్ ప్రెసిడెంట్ బొమ్మెన వెంకన్న,మంథని డివిజన్ అధ్యక్షులు బొద్దుల జగన్,జిల్లా వైస్ ప్రెసిడెంట్ జనగామ రవి,జిల్లా కార్యదర్శి సీపెల్లి రవీందర్,కృష్ణమాచారి తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ వసతి గృహాల్లో విద్యార్థులకు సరైన సౌకర్యాలు కల్పించాలి

### -తెలంగాణ బహుజన సమైక్య రాష్ట్ర అధ్యక్షులు చంటి ముదిరాజ్

పెద్దపల్లి,జనవరి28:(ప్రజాకలం జిల్లాప్రతినిధి)



ప్రభుత్వ వసతి గృహాల్లో విద్యార్థులకు సరైన సౌకర్యాలు లేక అరకొర వసతులతోనే నెట్టుకొస్తున్నారని,ప్రభుత్వం విద్యార్థులకు సరైన సౌకర్యాలు కల్పించాలని తెలంగాణ బహుజన సమైక్య రాష్ట్ర అధ్యక్షులు చంటి ముదిరాజ్ డిమాండ్ చేశారు. వసతి గృహాల్లోని విద్యార్థుల సమస్యలపై ఆదివారం చంటి ముదిరాజ్ మీడియాతో మాట్లాడుతూ పేద విద్యార్థులకు మౌలిక వసతులతోపాటు విద్యలో మెలకువలు పాటించి,ఉన్నతంగా రాణించాలనే ఉద్దేశంతో ప్రారంభించిన వసతి గృహాలు నిర్లక్ష్యానికి కేరాఫ్ అడ్రస్సులుగా మారాయని,వసతి గృహాల్లో విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందడం లేదని ఆరోపించారు. ఎస్సీ,ఎస్టీ,బీసీ,మైనారిటీ విద్యార్థులు సన్నబియ్యం లేక దుప్పట్లు సకాలంలో అందక ఇబ్బంది పడుతున్నారని,వీటి నిర్వహణపై అధికారులు పర్యవేక్షణ కొరబడిందని తెలిపారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నందున ఎస్సీ,ఎస్టీ,బీసీ,మైనారిటీ విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని అన్నారు. తక్షణమే ప్రభుత్వ వసతి గృహాల్లో విద్యార్థుల సమస్యలు తీర్చాలని ప్రభుత్వాన్ని కోరారు.

## కిచెన్ గార్డెన్ ద్వారా విద్యార్థులకు పౌష్టికాహారం అందించాలి

### - రాష్ట్ర ఐటీ,పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు



ఎలిగేడు,జనవరి 28:(ప్రజా కలం ప్రతినిధి)జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల ఆవరణలో కిచెన్ గార్డెన్ ఏర్పాటు చేసి విద్యార్థులకు పౌష్టికాహారం అందించే దిశగా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు అన్నారు. ఆదివారం రాష్ట్ర ఐటీ,పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు ఎలిగేడు మండలంలో పర్యటించి సుల్తాన్ పూర్ గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన కిచెన్ గార్డెన్ ను పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు, ఎమ్మెల్సీ టి.భాను ప్రసాద్ రావు లతో కలిసి పరిశీలించారు. రాష్ట్ర ఐటీ,పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు అందిస్తున్న సేవలు,అక్కడ అందుబాటులో ఉన్న వసతులు,మధ్యాహ్నం భోజనం,కిచెన్ గార్డెన్ నిర్వహణపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా లిరాష్ట్ర ఐటీ,పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు మాట్లాడుతూ,ప్రభుత్వ పాఠశాలలో అందుబాటులో ఉన్న 8 గుంటల స్థలంలో కిచెన్ గార్డెన్ ఏర్పాటు చేసి కూరగాయల మొక్కలు,ఆకు కూరలు పెంచుతూ వాటిని పిల్లలకు పౌష్టికాహారం క్రింద మధ్యాహ్నం భోజనంలో అందించడం మంచి ఆలోచన అని,కార్యక్రమాన్ని రూపొందించిన జిల్లా కలెక్టర్ ను,కట్టుదిట్టంగా నిర్వహిస్తున్న సంబంధిత అధికారులను అభినందిస్తున్న ట్లు తెలిపారు. జిల్లాలోని ఇతర ప్రభుత్వ పాఠశాలలు సైతం సుల్తాన్పూర్ జడ్పీహెచ్ఎస్ ను ఆదర్శంగా తీసుకొని అందుబాటులో ఉన్న స్థలంలో కిచెన్ గార్డెన్ ఏర్పాటు చేసుకునేందుకు చర్యలు తీసుకోవాలని మంత్రి సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ అర్షనపల్లి వెంకటేశ్వర్ రావు,ఉప సర్పంచ్ ఆకుల హరీష్ గౌడ్,ఇతర ప్రజా ప్రతినిధులు,జడ్పీహెచ్ఎస్ ప్రధానోపాధ్యాయులు ఏ.నరేంద్ర చారి,ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఏ సంతోష్ రెడ్డి,సంభందిత అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

## మున్నూరు కాపు కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి

### -ఎమ్మెల్యేలు విజయరమణా రావు,మక్కాన్ సింగ్ లకు కాపు నాయకుల వినతి

పెద్దపల్లి,జనవరి28:(ప్రజాకలం జిల్లాప్రతినిధి)

తెలంగాణ రాష్ట్ర మున్నూరు కాపు సంఘం కార్పొరేషన్ సాధనలో భాగంగా పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు,రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ లను మున్నూరు కాపు సంఘం తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ చింతపండు మహేందర్ పటేల్ కలిసి వినతిపత్రాలు అందించారు. రాష్ట్ర ప్రభుత్వ దృష్టికి మున్నూరు కాపు కార్పొరేషన్ విషయాన్ని తీసుకొని వెళ్లి మున్నూరు కాపు కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యేలను కోరారు. దీనికి ఎమ్మెల్యే లు విజయ రమణారావు,మక్కాన్ సింగ్ లు సానుకూలంగా స్పందించి త్వరలోనే ముఖ్యమంత్రి తో చర్చించి మేనిఫెస్టోలో పొందుపరిచినటువంటి మున్నూరు కాపు కార్పొరేషన్ ఏర్పాటుకు కృషి చేస్తామని భరోసా ఇచ్చినట్లు వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్నూరు కాపు సంఘం తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ చింతపండు మహేందర్ పటేల్,జిల్లా అధ్యక్షులు అనుమల మహేష్ పటేల్,కుల పెద్దలు పూదరి కిషన్ పటేల్,దాసరి రాజేశం పటేల్,చింతపండు స్వామి పటేల్,చింతపండు శంకరయ్య పటేల్,తోట రమేష్ పటేల్,సంఘ నాయకులు పాల్గొన్నారు.



## ముస్లిం ఐక్య సంఘం సమావేశం

### ముఖ్య అతిథిగా పాల్గొన్న సూరం శెట్టి కిషోర్

మధిర జనవరి 28 (ప్రజా కలం న్యూస్)

మధిర పట్టణంలో షాదీ ఖానా నందు ముస్లింల ఐక్య సంఘం తరపున ఐదు మండలాల ముఖ్య నాయకుల సమావేశం సెంట్రల్ కమిటీ అధ్యక్షుడు మౌలానా షేక్ ముజాహిద్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో మధిర మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సురంశెట్టి కిషోర్ ముఖ్య అతిథిగా





హాజరైనారు ఈ సందర్భంగా మాట్లాడుతూ.తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, విద్యుత్, రెవిన్యూ శాఖ మంత్రి వర్యులు గౌరవనీయులైన మల్లు భట్టి విక్రమార్క గెలుపునకు కృషిచేసిన ముస్లిం సోదరులకు ధన్యవాదాలు తెలిపారు. అలాగే దేశంలో మతం పేరుతో రాజకీయం చేస్తున్న బిజెపిని రాబోయే ఎన్నికల్లో ఓడించాలని పిలుపునిచ్చారు. అన్ని కులాలను మతాలను సమానంగా చూస్తూ ప్రజాపాలన కొనసాగిస్తున్న కాంగ్రెస్ పార్టీ ముస్లింలకు ఏప్పుడు అండగా ఉంటుందని, కాంగ్రెస్ ప్రభుత్వం ముస్లింలకు నాలుగు శాతం రిజర్వేషన్ ఇచ్చి న్యాయం చేసిందని, ఇప్పుడు కొలువుతీరిన కాంగ్రెస్ ప్రభుత్వం షాదీ ముబారక్ లో లక్ష రూపాయలతో పాటు తులం బంగారం కూడా ముస్లింలకు అందజేస్తుందని అన్నారు.. ముస్లిం సోదరులకు ఎలాంటి సమస్యలు ఉన్న భట్టి విక్రమార్క గారి దృష్టికి తీసుకుని వెళ్లి వెంటనే పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎస్సీ సెల్ అధ్యక్షులు దారా బాలరాజు పట్టణ మైనార్టీ సెల్ అధ్యక్షుడు షేక్ జహంగీర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు నిడమనూరి వంశీకృష్ణ మండల మైనార్టీ సెల్ అధ్యక్షుడు షేక్ జాకీర్ పట్టణ కాంగ్రెస్ నాయకులు షేక్ గౌసుద్దీన్, షేక్ బాషా ముస్లింల ఐక్య సంఘం నాయకులు సయ్యద్ కరీం, మహబూబ్ బాషా, షేక్ గాలిబ్, బాసిత్ అలీ, బాజీ ముదిగొండ, చింతకాని మండలం ముఖ్య నాయకులు పాల్గొన్నారు

## రాజీవ్ గృహకల్ప ప్లాట్లను అర్హులైన పేదలకు పంచాలి -తెలుగుదేశం పార్టీ డిమాండ్.

పాలేరు జనవరి 28(ప్రజా కలం న్యూస్)

ఖమ్మం రూరల్ ఆదివారం ప్రభుత్వం మున్నేరు నది ఒడ్డున రాజీవ్ గృహకల్ప పేరుతో నిర్మించిన 32 బ్లాకులలోని 2800 అపార్ట్ మెంట్ ప్లాట్లను గత పది సంవత్సరాలుగా ప్రజలకు పంచకుండా ఖాళీగా వుంచటాన్ని తెలుగుదేశం పార్టీ తప్పుపడుతూ అర్హులైన పేదలకు ఉచితంగా పంచాలని డిమాండ్ చేస్తున్నది. అనేక ప్రజాకర్షణ పథకాలకొరుకు వెంపర్లాడిన గత ప్రభుత్వం , మరేవో పతాకాల



కొరకు అన్వేషిస్తున్న ప్రస్థుత ప్రభుత్వం , ప్రజా ధనంతో నిర్మించిన ఇట్టి నివాస గృహాలను, ఎందుకు పేదలకు పంచలేదో చెప్పాలని గత ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ ఇప్పటికైనా ఈ ప్రభుత్వం తక్షణమే పేదలకు పంచాలని తెలుగుదేశం పార్టీ డిమాండ్ చేస్తుంది. ఉపయోగం లో లేక శిథిలావస్తుకు చేరుతున్న ఇట్టి గృహాలను తెలుగుదేశం పార్టీ బృందం పరిశీలించినది. ఈ కార్యక్రమం లో తెలుగుదేశం పార్టీజిల్లా ఉపాధ్యక్షులు కొండబాల కరుణాకర్ ,లీగల్ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లెంపాటి అప్పారావు , నాయకులు మాజీ సింగిల్ విండోచైర్మన్ గడిపూడి వెంకటేశ్వర్లు , మాజీ సర్పంచ్ చావా రామారావు , నాయకులు , పాలడుగు క్రిష్ణప్రసాద్ , పద్మనాబుల నారాయణరావు , కర్నాటి అశ్వనీకుమార్ చావా అజయ్ , దొడ్డా క్రిష్ణారావు, తదితరులు పాల్గొన్నారు.



## నేడు సూర్యాపేట లో గామ్ ఛలో అభియాన్

సూర్యాపేట:ప్రజాకలం జిల్లా ప్రతినిధి, జనవరి 28

గామ్ ఛలో అభియాన్ కార్యక్రమంలో భాగంగా జిల్లా కేంద్రమైన సూర్యాపేట లో సోమవారం మధ్యాహ్నం 2:00 లకు జిల్లా బీజేపీ కార్యాలయం నందు సమావేశం ఏర్పాటు చేయడం జరిగిందని సూర్యాపేట బి జె పి జిల్లా అధ్యక్షులు బొబ్బా భాగ్యరెడ్డి తెలిపారు .ఈ సమావేశానికి ముఖ్య అతిధులుగా రాష్ట్ర ఉపాధ్యక్షులు సంకినేని వెంకటేశ్వరావు , పార్లమెంట్ ప్రభారీ చాడ శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర అధికార ప్రతినిధి కట్ట సుధాకర్ పాల్గొంటారు, కావున మండల అధ్యక్షులు, ఆ పై స్థాయి బాధ్యతలు కలిగిన వారు తప్పక ఈ సమావేశనికి హాజరు కావాలని కోరారు.

## సాంకేతిక సహాయకుల సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక



మధిర జనవరి 28 (ప్రజా కలం న్యూస్)

మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకం ఖమ్మం జిల్లా సాంకేతిక సహాయకుల సంఘం నూతన కార్యవర్గాన్ని ఆదివారం రోజున టి.టి.డి.సి నందు రాష్ట్ర ఉపాధ్యక్షులు మేరుగు శ్రీనివాస రావు, ఖమ్మం జిల్లా గౌరవ సలహాదారులు మద్దాలి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఏర్పాటు చేయటం జరిగింది.

గౌరవ అధ్యక్షులుగా షేక్ నజీర్, అధ్యక్షులుగా పగిడిపల్లి మనోహర్ రావు, ప్రధాన కార్యదర్శిగా ఆవుల సంతోష్ కుమార్, కోశాధికారిగా ఆదుర్తి రమేష్ కుమార్, గౌరవ సలహాదారులుగా గద్దల భాస్కర్ లను సాంకేతిక సహాయకులందరు కలిసి ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.

అనంతరం పూర్తి స్థాయి కమిటీలో ఉపాధ్యక్షులు గా బోడేపూడి వాణి, దండాల నర్సింహా రెడ్డి, మడుపల్లి రామకృష్ణ, జాయింట్ సెక్రటరీలుగా రేలచర్ల అనిల్ కుమార్, బి డేవిడ్ రాజు, మాతంగి నాగరాజు, ప్రచార కార్యదర్శిలుగా సపావత్ నాగేశ్వర్ రావు, గోసు నాగేందర్, కె భవాని, కార్యవర్గ సభ్యులుగా పెరుమాళ్ళ విజయలక్ష్మి, వేల్పుల ముత్తయ్య, ఎన్ గోపాల్, ఐ నాగేశ్వర్ రావు, ఎమ్ వెంకటేశ్వర్లు, ఏ సౌజన్య, బి సుప్రియ, పి వీరబాబు, జి వెంకటేశ్వరరావు, వెంకటరమణ, వై వెంకటేశ్వర్లు, వై యాకయ్య లను ఎన్నుకోవడం జరిగింది.

## భారత సేవా రత్న అవార్డు అందుకున్న చిడెం సాయి ప్రకాష్




వాజేడు జనవరి 28( ప్రజాకలం ప్రతినిధి) ములుగు జిల్లా మారుమూల ప్రాంతామైన వెంకటాపురం మండలం చెందిన వక్తి చేయూత ఫౌండేషన్ ద్వారా పుట్టిన ఉరుకి ఏదో చేయాలన్న తపనతో ప్రజలకూ మంచి చేయాలనీ ఉద్దేశం తో తన చేయూత ఫౌండేషన్ ద్వార అనేక మందికి సహయాం చేస్తూ చేయూత స్వచ్ఛంద సేవా సంస్థ నీ స్థాపించి అతి కొద్దకాలంలోనే అనేక రకాల కార్యక్రమాలు నిర్వహించి ప్రజల ఆదరణ పొంది తన సేవలు జిల్లాలు దాటి ఏంతో మందికి సహాయపడ్డారు. చేయూత స్వచ్ఛంద సేవా సంస్థ చేస్తున్నా సేవలను గుర్తించి తాసుబెల్లి ఫౌండేషన్ 25 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా నాలుగు రాష్ట్రాల నుండి గౌరవ భారత సేవా రత్న అవార్డు గ్రహీతగా ఎంపిక చేసి సత్కరించి అవార్డు ఇచ్చి సన్మానించారు,తాసుబెల్లి ఫౌండేషన్ వారు ఆదివారం రోజున ఆంధ్రప్రదేశ్, వైజాగ్ లో నిర్వహించారు. ఈ కార్యక్రమం లో అవార్డు గ్రహీతలు ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, కర్ణాటక, ఒరిస్సా, రాష్ట్రాల నుండి ఎంపికైన వారిలో చేయూత స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షుడు చిడెం సాయి ప్రకాష్ కూడా ఉన్నారు. చేయూత స్వచ్ఛంద సేవా సంస్థ ఫౌండేషన్ నుగూరు వెంకటాపురం ములుగు జిల్లా కు ....గౌరవ భారత రత్న సేవ అవార్డు తనకు రావడం నూగూరు వెంక టాపురం కు వచిన దిగా భావిస్తున్నాని సంస్థ అధ్యక్షుడు చిడెం సాయి ప్రకాష్ అన్నారు దీనికి సహకరించిన ప్రతీ ఒక్కరికి పేరు పేరున ధన్యవాదములు తెలిపారు.

## మాత రామాయి సమాధిని సందర్శించిన నల్గొండ మేధావులు



ముంబై:(ప్రజా కలం ప్రతినిధి) జనవరి 28 డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గారి సతీమణి మాత రమాయి గారి ముంబైలోని సమాధికి నల్గొండ మేధావులు నివాళి అర్పించారు. ముంబై బాంద్రాలోని జియో వరల్డ్ సెంటర్ లో జనవరి 27, 28 రెండు రోజులుగా లైయన్స్ క్లబ్ వారి జాతీయ సమావేశానికి గుండా గోపాల కృష్ణమూర్తి (సహాయ కార్యదర్శి లైయన్స్ అయ్ హాస్పిటల్, మిర్యాలగూడ), ముక్కపాటి వెంకటేశ్వరరావు కార్యదర్శి, డాక్టర్ జాడి రాజు కోశాధికారి, సీనియర్ అంబేడ్కరైట్ మేధావి హాజరైయ్యారు.

ఆదివారం మధ్యాహ్నం బాబాసాహెబ్ సమాధిఐన "చైత్యభూమి", ఆయన నివాసమైన "రాజగృహ", అనంతరం మాత రమాయి సమాధి "స్ఫూర్తిస్థల్" లను సందర్శించారు.

ఈ సందర్భంగా బహుజన మేధావి డాక్టర్ జాడి రాజు మాట్లాడుతూ తల్లి రమాయి అనంత త్యాగం వల్లనే అంబేడ్కర్ ఉన్నత విద్యను పొందడానికి సుమార్గం ఏర్పడిందని, అనేక సామాజిక ఆర్థిక పోరాటాలకు దోహద పడిందని, అంబేడ్కర్ కు బహుజన విముక్తి రచనలు రాయడానికి సహకరించిందని, అయితే ఆమె మాత్రం చాలిచాలని దుర్భర జీవితాన్ని జీవించి నేటి బహుజన లోకానికి ఉజ్వల భవిష్యత్తు నుచ్చిన మహాకరుణమై తల్లి అంటూ బావోద్రేకంతో చరిత్రను వల్లించారు. ఆమె సేవ స్మృతులను తమ బహుజన ఉద్యమం ఎన్నటికి మర్వదని "స్ఫూర్తిస్థల్" సాక్షిగా జాడిరాజు శపథం చేశారు.

## పెంపుడు జంతువులకు జనవరి 29న మల్కాజిగిరిలో టీకాలు



మల్కాజిగిరి,జనవరి28(ప్రజా కలం ప్రతినిధి)

పెంపుడు జంతువుల అవగాహన వారోత్సవాల్లో భాగంగా మల్కాజిగిరి పశువైద్యశాలలో 29 జనవరి రోజున పెంపుడు జంతువులకు టీకాలను వెయ్యనున్నట్లు మల్కాజిగిరి పశు వైద్యశాల అధికారి డాక్టర్ స్వాతి తెలిపారు.ఆదివారం డాక్టర్ స్వాతి తెలిపిన ప్రకటనలో ప్రతి సంవత్సరం 14 జనవరి నుంచి 31 జనవరి వరకు అవగాహన వారోత్సవాలను నిర్వహిస్తారని అందులో భాగంగా 29వ తేదీ జనవరి నేడు మల్కాజిగిరి పశు వైద్యశాలలో పిల్లులకు,క్కలకు పెంపుడు జంతువులకు టీకాలను ఉచితంగా వేస్తున్నట్లు వారు పేర్కొన్నారు.

## అపన్నహస్త బృందం ఆర్థిక చేయూత

సిద్దిపేట : 28 జనవరి 2024 ( ప్రజా కలం ప్రతినిధి ) ఆపన్నహస్త మిత్ర బృందం గజ్వేల్ వారి 83 వ ఆర్థిక సహాయ కార్యక్రమం జరిగింది. సిద్దిపేట జిల్లా లోని ఎన్సాన్ పల్లి గ్రామానికి చెందిన సిరిసిల్ల సాయి చరన్ బ్లడ్ క్యాన్సర్ తో బాధపడుతున్నారు వారి కుటుంభానికి మా వంతు సాయంగా నగదు 20000/అందివ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు పాశికంటి బాలచంద్రం, ప్రధాన కార్యదర్శి కటుకం శ్రీనివాస్, కోషాధి కారి కొల్లూరి శ్యామ్ ప్రసాద్, సభ్యులు ,కొలిచెలివే స్వామి, రవి కుమార్, సత్యనారాయణ, కృష్ణ , శ్రీకాంత్, గిరిబాబు , అనిల్, శ్రీకాంత్, ఎంపీటీసీ ప్రశాంత్ గౌడ్, సర్పంచ్ రవి గౌడ్ మరియు కుటుంబ సభ్యులు స్థానికులు పాల్గొన్నారు.



## రాష్టమంత్రి తుమ్మల నాగేశ్వరావును కలిసిన యువ నాయకులు అడపా అనీల్ చౌదరి

తల్లాడ, జనవరి 28 (ప్రజా కలం న్యూస్): రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావును తల్లాడ మండలం నూతనకల్లు గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు అడపా అనీల్ చౌదరి కలిశారు. ఆదివారం ఖమ్మంలోని క్యాంపు కార్యాలయంలో మంత్రిని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించారు. ఈ సందర్భంగా ఆయన మంత్రిని శాలువాలు, పూలమాలలతో సన్మానించి సత్కరించారు. అనంతరం అనిల్ మాట్లాడుతూ రాజకీయాల్లో అనేక



అనుభవం ఉన్న మంత్రి తుమ్మల నాయకత్వంలో జిల్లా అభివృద్ధిలో పరుగులు పెడుతుందన్నారు. కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు నున్న రామకృష్ణతో కలిసి మంత్రిని కలిసినట్లు ఈ సందర్భంగా తెలిపారు. సత్తుపల్లి నియోజకవర్గంలో ఏ ఎన్నికలు జరిగినా కాంగ్రెస్ పార్టీదే విజయమన్నారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట పలువురు తల్లాడ మండల నాయకులు ఉన్నారు.

## కొరివిలో వీరభద్రస్వామిని దర్శించుకున్నసైదులునాయక్

కొణిజర్ల, జనవరి 28 (ప్రజా కలం న్యూస్):

మహబూబాబాద్ జిల్లాలో ప్రముఖ పుణ్యక్షేత్రమైన కొరివిలో వీరభద్ర స్వామిని కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు, గిరిజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు



బాధావత్ సైదులు నాయక్ బృందం ఆదివారం దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయంలో వారు ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన సందర్భంగా వారు స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. వీరభద్రస్వామి వారి దయతో రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని, ప్రజలందరూ ఆయు రారోగ్యాల తో అష్టైశ్వర్యాలతో వర్ధిల్లాలని సైదులు నాయక్ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట మాజీ వార్డ్ మెంబర్ గుగులోతు నరసింహారావు, నాగేశ్వరరావు, శ్రీను, మంగ్యా, బాసు, తదితరులు ఉన్నారు.

## ముకుంద చారి ట్రబుల్ ట్రస్ట్ కార్యాలయం ప్రారంభం.

### ముఖ్యఅతిథి జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు వనమా వేణుగోపాల్




మధిర జనవరి 28 (ప్రజా కలం న్యూస్ )

ఖమ్మం జిల్లా ట్రంక్ రోడ్ శివాలయం షాపింగ్ కాంప్లెక్స్ నందు ముకుంద చారి ట్రబుల్ ట్రస్ట్ కార్యాలయం ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు వనమా వేణుగోపాల్ పాల్గొని ప్రారంభించారు . అనంతరం వచ్చిన పలువురు అతిథులు ట్రస్ట్ చైర్మన్ చెరుకూరి రాజీ ని అభినందించి శుభాకాంక్షలు తెలిపారు . ఈ సందర్భంగా ట్రస్ట్ చైర్మన్ చెరుకూరి రాజీ మాట్లాడుతూ ఈ ట్రస్టు ద్వారా పలు సేవా కార్యక్రమాలు నిర్వహించామని నిరుపేదలకు ఆహార పొట్లాలు పంపిణీ , దుప్పట్లు మరియు రగ్గులు పంపిణీ అలాగే ముగ్గుల పోటీలు నిర్వహించడం ఉచితంగా మందులు పంపిణీ వంటి కార్యక్రమాలు ఎన్నో చేపట్టారని అన్నారు . మందు మందు ఈ ట్రస్ట్ ద్వారా మరికొన్ని సేవలు నిర్వహిస్తామని ఎంతో మందికి ఉపయోగపడేలా కార్యక్రమాలు చేస్తామని తెలిపారు . ఈ కార్యక్రమంలో పరుచూరి సేవ సమితి నిర్వాకులు పున్నయ్య చౌదరి , కె వి సత్యనారాయణ , త్రీ టౌన్ సిపిఎం నాయకులు యర్ర శ్రీకాంత్ , సుబ్బారావు , చెరుకూరి భాస్కరరావు , వినోద్ కుమార్ తదితరులు పాల్గొన్నారు .

## ఉర్సు ఉత్సవాల్లో పాల్గొన్న మాజీమంత్రి ఎర్రబెల్లి, మాజీ ఎమ్మెల్యే అరూరి

(వరంగల్/పర్వతగిరి) జనవరి 28, ప్రజాకలం ప్రతినిధి.

ఆదివారం పర్వతగిరి మండల కేంద్రంలోని అన్నారం షరీఫ్ ఉర్సు ఉత్సవాల్లో భాగంగా హాజ్రత్ సయ్యద్ యాకూబ్ షావలి దర్గాలో మాజి మంత్రి వర్యులు ఎర్రబెల్లి దయాకర్ రావు తో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించిన బి అర్ ఎస్ పార్టీ వరంగల్ జిల్లా అధ్యక్షులు వర్ధన్నపేట నియోజకవర్గ మాజి శాసనసభ్యులు అరూరి రమేష్. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.





## అశేష భక్త జన సంద్రంతో నిండిపోయిన ఘట్కేసర్ శ్రీ శ్రీ శ్రీ గట్టు మైసమ్మ అమ్మవారి జాతర

ప్రజా కలం ప్రతినిధి ఘట్కేసర్:-

మేడ్చల్ జిల్లా ఘట్కేసర్ మున్సిపల్ గట్టు మైసమ్మ జాతరలో అమ్మవారి మొక్కులు తీర్చుకున్న భక్తులు. గట్టు మైసమ్మ గుట్ట అశేష భక్త జన సంద్రంతో నిండిపోయింది. మౌళిక సౌకర్యాలతో పాటు భద్రత ఏర్పాట్లతో రంగం వేస్తూ.. జాతరలో అంబరాన్నంటిన భక్తుల సంబరాలు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులుగా మాజీ మంత్రి ఈటల రాజేందర్ బిజెపి పార్టీ జాతీయ నాయకులు మురళీధర్ రావు మేడ్చల్ నియోజకవర్గం కంటెస్టెంట్ ఎమ్మెల్యే బీజేపీ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, రాష్ట్ర ఎంపీపీల పోరం అధ్యక్షులు, ఘట్కేసర్ మండల ఎంపీపీ ఏనుగు సుదర్శన్ రెడ్డి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. రాష్ట్ర ప్రజలంతా సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో పోచారం మున్సిపాలిటీ అధ్యక్షులు నానావత్ సురేష్ నాయక్ శివతదితతర నాయకులు, గ్రామ ప్రజలు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## మేడారంలో భారీగా ట్రాఫిక్

### భారీగా తరలివస్తున్న భక్తులు

ములుగు జిల్లా ప్రతినిధి, జనవరి 28, ప్రజాకలం:-

మేడారం జనసంద్రమవు తున్నది.. మహా జాతర దగ్గరపడుతున్న కొద్దీ భక్తుల రాక రోజురోజుకూ పెరుగుతున్నది. కోరిన కోర్కెలు తీర్చుతూ భక్తుల కొంగుబంగారంగా విలసిల్లు త్తున్న తల్లులను తనివితీరా కొలిచేందుకు



బారులు తీరుతున్నారు. రాష్ట్ర నలుమూలల నుంచే కాకుండా ఆంధ్రప్రదేశ్, ఛత్తీస్‌గఢ్, మహారాష్ట్ర, ఒడిశా తదితర రాష్ట్రాల్లోని ప్రజలు వన దేవతల దర్శనానికి తరలివస్తు న్నారు. భక్తుల రద్దీతో ఆదివారం మేడారం పరిసర ప్రాంతాల్లో భారీగా ట్రాఫిక్ జాం అయింది. జంపన్న వాగు నుంచి చింతల్ x రోడ్డు వరకు రద్దీ కొనసాగు తున్నది. పోలీసుల ఆధ్వర్యంలో వాహనాల తరలింపు ప్రక్రియ కొనసాగుతున్నది. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా తగిన చర్యలు తీసుకుంటామని అధికారులు తెలిపారు...

### పోచారం మున్సిపాలిటీ అన్నోజిగూడ

## 10 వ వార్డులో ఫాస్టర్ ఏలిషా ఆకస్మిక మరణం

### ఫాస్టర్ ఫ్యామిలీకి రూ.5 వేలు సాయం చేసిన కౌన్సిలర్ మెట్టు బాల్ రెడ్డి

### పోచారం బీఆర్ఎస్ కార్యకర్తలకు అండగా ఉంటానని హామీ

### ఏ కష్టమొచ్చినా ఒక్క ఫోన్ చేస్తే చాలంటూ కార్యకర్తలకు భరోసా



(ప్రజాకలం ప్రతినిధి) ఘట్కేసర్:- ఘట్కేసర్ మున్సిపాలిటీ కార్యకర్తలకు నేనున్నానంటూ.. మనోధైర్యం కల్పించిన మెట్టు బాల్ రెడ్డి మేడ్చల్ జిల్లా పోచారం మున్సిపాలిటీ 10వ వార్డులో విషాదం జరిగింది. రాజీవ్ గృహకల్ప కాలనీలోని 80వ బ్లాక్ 7వ రూమ్ కి చెందిన ఫాస్టర్ ఎలిసా చనిపోయారు. కుటుంబ పెద్దను కోల్పోవడంతో ఆ కుటుంబ సభ్యులు తీవ్ర శోకసంద్రంలో మునిగిపోయారు. నడిచే నావ సముద్రంలో మునిగినట్టు వారికి తీవ్ర అన్యాయం చేసి వెళ్లిపోయారు. ఎలిషా బీఆర్ఎస్ కార్యకర్త. పార్టీ కోసం అహర్నిశలు కృషి చేశారు. ఎలిషా మరణ వార్త తెలియడంతో స్థానిక కౌన్సిలర్ మెట్టు బాల్ రెడ్డి తీవ్ర సంతాపం తెలిపారు. మృతుడి కుటుంబ సభ్యులను కలిసి ఓదార్చి 5 వేల రూపాయల సాయం చేశారు. వారి కుటుంబానికి అండగా ఉంటానని తెలిపారు. కుటుంబ సభ్యులకు ఆ దేవుడు మనోధైర్యాన్ని ఇవ్వాలని ప్రార్థించాడు. పోచారం మున్సిపాలిటీలో ఏ బీఆర్ఎస్ కార్యకర్తకు ఏ కష్టమొచ్చినా వారికి తనవంతు సాయం చేస్తానని హామీ ఇచ్చారు.

## కొరిపల్లి పల్లి శ్రీనివాస్ కు న్యూ లైఫ్ థియోలాజికల్ యూనివర్సిటీ నుండి కీర్తి పురస్కార్ నేషనల్ అవార్డు ప్రధానం

### అవార్డును ప్రధానం చేసిన చైర్మన్ రెవరెండ్ డాక్టర్ జోసఫ్ పాలంగి

### కొరిపల్లి శ్రీనివాస్ కు పలువురు అభినందనలు.

**ఖమ్మం జనవరి 28(ప్రజా కలం న్యూస్)**

ఖమ్మం నగరానికి చెందిన ప్రముఖ సంఘ సేవకుడు కొరిపల్లి శ్రీనివాస్ కు న్యూ లైఫ్ థియోలాజికల్ యూనివర్సిటీ వారు కీర్తి పురస్కార్ నేషనల్ అవార్డు , మెడల్ ను సంస్థ చైర్మన్ ఫౌండర్ రెవరెండ్ డాక్టర్ జోసఫ్ పాలంగి హైదరాబాదులోని రవీంద్ర భారతిలో జరిగిన కార్యక్రమంలో ప్రధానం చేసినట్లు కొరిపల్లి శ్రీనివాస్ ఒక ప్రకటనలో తెలిపారు . కొరిపల్లి శ్రీనివాస్ స్వస్థలం ఖమ్మం జిల్లా కామేపల్లి మండలం పాత లింగాల గ్రామం . మధ్యతరగతి కుటుంబం లో కీర్తిశేషులు కొరిపల్లి వెంకయ్య – వెంకటమ్మ దంపతులకు 13వ సంతానం . తన కూతురు వేద సన్నీ హిత ఇటీవలే స్వర్గస్తులైనారు . వీరి పేర్లతో గత పది సంవత్సరాల క్రితం నుండి కె వి వి వి మెమోరియల్ ట్రస్టు ఏర్పాటు చేసి ఆ ట్రస్ట్ ద్వారా ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహించారు . విద్య వైద్య ఆరోగ్య విషయాలను గుర్తించి అనాథలు వృద్ధులు బీద కుటుంబాను గుర్తించి వారికి చేతనయి నంతవరకు సహాయం అందిస్తూ , మధ్య తరగతి కుటుంబంలో నివసిస్తున్న తల్లి తండ్రి లేని పిల్లలను గుర్తించి హాస్టల్లో చేర్పించి దుస్తులు , పుస్తకాలు ఇప్పిస్తూ , ప్రమాదానికి గురైన కుటుంబాలను గుర్తించి వారికి ఆర్థిక సాయం అందించి మెరుగైన వైద్యం అందించే విధంగా సేవలు అందించారు .




వారు చేస్తున్న సేవలను గుర్తించి హైదరాబాద్ రవీంద్రభారతిలో జరిగిన అవార్డు ప్రధాన ఉత్సవంలో అవార్డు ఇవ్వడం జరిగింది. . ఈ అవార్డు ద్వారా మరింత బాధ్యత పెరిగి నాకు చేతనైనంత వరకు సామాజిక సేవా కార్యక్రమాలను చేస్తానని నేను చేసిన సేవలను గుర్తించి కీర్తి పురస్కార్ అవార్డు తో పాటు మెడల్ ను తనకు బహూకరించిన యూనివర్సిటీ ఫౌండర్ చైర్మన్ బిషప్ రెవ. డాక్టర్ బిషప్ పాలంగి లకు శ్రీనివాస్ ప్రత్యేకమైన ధన్యవాదములు తెలిపారు .

## వాకాడు మండలం నుండి భారీగ జన సమీకరణ

### కొడవలూరు, దామోదర్రెడ్డి , ఆధ్వర్యంలో బస్సు యాత్రకు వైసీపీ శ్రేణులు సిద్ధం



గూడూరు (ప్రజా కలం) ప్రతినిధి జనవరి,28, తిరుపతి జిల్లా గూడూరు నియోజకవర్గం కోట వాకాడు మండలాలు బస్సు యాత్ర కు భారీగా జన సమీకరణకు కొడవలూరు కసరత్తు. వాకాడు: ఈరోజు కోట పట్టణంలో జరగబోవు సాధికారిక బస్సు యాత్రకు వాకాడు మండలము నుండి భారీగా జన సమీకరణ కు సీనియర్ రాజకీయ నాయకుడు,వాకాడు సొసైటీ చైర్మన్ కొడవలూరు దామోదర్ రెడ్డి విస్తృత ఏర్పాట్లు చేస్తున్నారు. మండల పరిధిలోని నాయకులందరినీ సమన్వయ పరుచుకుంటూ,అన్ని గ్రామాలకు బస్సులు, ఆటోలు పంపుతున్నారు. వాకాడు గ్రామం నుండి దాదాపు వెయ్యి మంది ఈ బస్సు యాత్రకు తరలి వెళ్లే విధంగా ఉపసర్పంచి పాపా రెడ్డి రాజశేఖర్ రెడ్డి విస్తృత ఏర్పాటు చేసినారు. మరోసారి వాకాడు వైకాపా కంచుకోటలిగా నిరూపించేందుకు ఈ బస్సు యాత్రలో అందరి సహకారంతో లికొడవలూరు బల ప్రదర్శన చూపబోతున్నారు.

## దొంగతనంగా డబ్బులు ఇచ్చి కండవలు కప్పుతున్న సోమిరెడ్డి

### సోమిరెడ్డి,,ప్రజల్లో మెప్పు పొంది గెలుచుకో అటున కాకాని

సర్వేపల్లి (ప్రజా కలం) ప్రతినిధి జనవరి,28, ఉమ్మడి నెల్లూరు జిల్లా సర్వేపల్లి నియోజకవర్గం సర్వేపల్లి వైకాపాలోకి ఉధృతంగా వలసలు" పొదలకూరు మండలం, బత్తులపల్లి గ్రామం నుండి మంత్రి కాకాణి సమక్షంలో తోకల



నాగేశ్వరరావు, సుబ్బ నరసయ్య, తెల్ల మేకల కోటయ్య, సునీల్ యాదవ్, కొత్త దశయ్య, కోనేటి నరేంద్ర, ఊచపల్లి సుబ్బయ్య తదితరులతో కలిసి తెలుగుదేశం పార్టీని వీడి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరిన 25 కుటుంబాలు" సర్వేపల్లి లో నానాటికి దిగజారుతున్న తెలుగుదేశం పార్టీ పరిస్థితిలి సోమిరెడ్డి కూలీ డబ్బులు ఇచ్చి తెలుగుదేశం పార్టీ వారికే కండువాలు కప్పి టికెట్ సాధించాలని ప్రయత్నాలు చేస్తూ ప్రజలలో నవ్వుల పాలు సోమిరెడ్డి గ్రామాలలో పర్యటిస్తే బయట నుండి తీసుకెళ్లిన జనం తప్ప ఒక్కరు కూడా ఇంటి నుంచి బయటకు రాని గ్రామాలు ఉన్నాయి. సర్వేపల్లి లో తెలుగుదేశం పార్టీ పరిస్థితి అగమ్య గోచరంగా తయారు కావడంతో స్తబ్దుగా ఉన్న తెలుగుదేశం పార్టీ నాయకులు. సోమిరెడ్డి అధికారంలో ఉన్నప్పుడు కార్యకర్తలను, నాయకులను పట్టించుకోకపోవడం, అవినీతి సంపాదనే ధ్యేయంగా పనిచేయడంతో కార్యకర్తలలో పట్టు కోల్పోయిన సోమిరెడ్డి. సోమిరెడ్డి సర్వేపల్లి లో పోటీ చేస్తే తెలుగుదేశం పార్టీ రాష్ట్రంలో సర్వేపల్లి ని విడిచిపెట్టి 174 స్థానాల లోనే పోటీ చేసినట్లుగా పరిగణించాలని చర్చించుకుంటున్న సొంత తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు సోమిరెడ్డి కి సర్వేపల్లి లో 5వ సారి, నెల్లూరు జిల్లాలో 6వ సారి వరుస ఓటమి ఖాయం అని అభిప్రాయపడుతున్న విశ్లేషకులు

### కేంద్ర ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలను వ్యతిరేకిస్తూ ఫిబ్రవరి 16న జరిగే

# గ్రామీణ బందును జయప్రదం చేయండి




### తెలంగాణ రైతు సంఘం జిల్లాప్రధానకార్యదర్శి ఈసంపెల్లిబాబు

పర్వతగిరి జనవరి28, (ప్రజాకలంప్రతినిధి)

కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న రైతు, కార్మిక, వ్యవసాయ కార్మిక వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా ఫిబ్రవరి 16న గ్రామీణ బందును జయప్రదం చేయాలని తెలంగాణ రైతు సంఘం జిల్లాప్రధానకార్యదర్శి ఈసంపెల్లిబాబు పిలుపునిచ్చారు. పర్వతగిరి మండల కేంద్రం రైతు వేదికలో జరిగిన కార్మిక కర్షక మండల సదస్సు లో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ ప్రజలకు అనేక హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన బిజెపి ప్రభుత్వం గత పది సంవత్సరాల కాలంలో అనుసరించిన విధానాల మూలంగా దేశం దివాలా తీసింది అన్నారు.

ప్రజల సంపద అంబానీ,అధాని వంటి కార్పొరేట్ శక్తులకు అక్రమంగా అప్పనంగా కట్టబెట్టిందన్నారు. దేశానికి తిండి పెట్టే రైతాంగం పట్ల అనేక భారాలు మోపిందన్నారు. రైతు వ్యతిరేక నల్ల చట్టాలను తీసుకువచ్చి రైతులను బలవంతంగా భూముల నుండి వెళ్ళగొట్టే ప్రయత్నం చేసిందని రైతాంగ ఉద్యమాలకు తలొగ్గి కేంద్ర ప్రభుత్వం మూడు నల్ల చట్టాలను వెనక్కి తీసుకుందన్నారు.

కార్మిక వ్యతిరేక విధానాలు పాల్పడుతూ కార్మికుల హక్కులను కాలరాసే విధంగా కార్మిక వ్యతిరేక చట్టాలను తీసుకొచ్చిందన్నారు. వామపక్షాల పోరాట ఫలితంగా వచ్చిన ఉపాధి హామీ చట్టాన్ని బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఈ పది సంవత్సరాల కాలంలో చట్టాన్ని పూర్తిగా నిర్వీర్యం చేసిందన్నారు. ఉపాధి కూలీల జాబ్ కార్డులకు ఆధార్ అనుసంధానం చేయాలని కేంద్ర ప్రభుత్వం నిర్వహించడం ఎంతవరకు సబబు అని ప్రశ్నించారు. రాను రాను బడ్జెట్ ను తగ్గిస్తూ ఉపాధి హామీ పథకానికి తుట్లు పొడుస్తుంది అన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు మాదాసియాకుబ్, భవన నిర్మాణ కార్మిక సంఘం మండల కన్వీనర్ రావుల రాజు, ఎండి రహిమాన్, తుంగ మహేష్ జంగా రమేష్ చిన్న చిన్న పెల్లి కుమార్, రైతు సంఘం మండల కన్వీనర్ జంగా మల్లికార్జున్ తదితరులు పాల్గొన్నారు.

## సర్పంచ్‌ఉపసర్పంచ్ లకు అంబేద్కర్ యూత్ ఆధ్వర్యంలో సన్మానం


జనవరి28, వర్ధన్నపేట. (ప్రజాకలంప్రతినిధి)

చెన్నారం గ్రామంలో పాలక వర్గం పదవి కాలం ఈ నెలలో ముగియనుండటంతో డా. బి.ఆర్. అంబేద్కర్ యూత్ అధ్వర్యంలో సర్పంచ్ శ్రీ పోనుగోటీ భాస్కర్ రావు కి మరియు ఉపసర్పంచ్ మడిపెల్లి రాజమౌళి గౌడ్ కి సన్మానం చేయడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆత్మ కమిటీ అధ్యక్షులు శ్రీ గుజ్జ గోపాల్ రావు పాల్గొన్నారు . ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి చెన్నారం గ్రామాన్ని అన్ని దశల అభివృద్ధి పథం లో నడిపిస్తూ... నిరంతరం ప్రజా శ్రేయస్సు కోరే శ్రీ పోనుగోటి భాస్కర్ రావు వారు మునుముందు మరి ఎన్నో పదవులు అధిరోహించాలని కోరుకుంటూ .. అంబేద్కర్ యూత్ అధ్యక్షులు మరియు కమిటీ సభ్యులు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమం లో అంబేద్కర్ యూత్ అధ్యక్షులు బర్ల రాజు ,పెద్దలు బర్ల జీవన్ బాబు జన్ను బిక్షపతి,జన్ను కుమారస్వామి జన్ను బాబు, అకులపెల్లి కరుణాకర్,మరియు కమిటీ సభ్యులు. వేల్పుల ప్రవీణ్ కుమార్, జన్ను కుమార్, బర్ల రాజ్ కుమార్, అడ్డూరి చిన్న, జన్ను నాగరాజు, బర్ల సహదేవ్, వేల్పుల ప్రశాంత్ కలకోటి వెంకటేష్ , బర్ల సురేష్ , నాంపెల్లి రాకేష్ , కలకొటి హరీష్ , జన్ను వంశీ.మరియు గ్రామ పెద్దలు సుంచికల రవీందర్ రావు మరియు జనగాం పెద్ద యకయ్యా , కర్మిళ్ళ లక్ష్మణ్, జన్ను చేరాలు తదితరాలు పాల్గొన్నారు



## పుట్టుక నీది, చావు నీది బ్రతుకంతా ప్రజలది

### :సిపిఐ జాతీయ కార్యదర్శి నారాయణ




ప్రజాకలం/ కుత్బుల్లాపూర్

జన విజ్ఞాన వేదిక మేడ్చల్ జిల్లా అధ్వర్యంలో మేధావి , విద్యావేత్త, ఉపాధ్యాయ సంఘం నాయకులు (STU) కామ్రేడ్ నవులూరి సాంబశివరావు సంస్మరణ సభ ప్రగతి నగర్ సుందరయ్య భవన్లో నిర్వహించడం జరిగింది. ఈకార్యక్రమనికి ముఖ్య అతిథిగా సిపిఐ జాతీయ కార్యదర్శి డాక్టర్ నారాయణ హాజరై నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.... సాంభశివరావు విద్యావేత్త, మేధావి, అని కొనియాడారు. ఆయన పుట్టుక నీది, చావు నీది బ్రతుకంతా ప్రజలది అనట్లు బ్రతికరని పేర్కొన్నారు. అనంతరం సీపీఐ బాచుపల్లి మండల సమితి అధ్వర్యంలో కామ్రేడ్ డాక్టర్ నారాయణని శాలువాతో సత్కరించారు. ఈకార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి పాలబిందెల శ్రీనివాస్, ఆశి. యాదయ్య, జన విజ్ఞాన వేదిక నాయకులు చారి, కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి బాలుపీరు, కుటుంబ సభ్యులు, ఉపాధ్యాయ సంఘం నాయకులు, తన స్నేహితులు, అభిమానులు, సానుభూతి పరులు సిపిఐ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## బీరప్ప గొల్ల కురుమ సంఘం అధ్యక్షునిగా ఒగ్గు కృష్ణ

తుర్కపల్లి(ప్రజాకలం)

తుర్కపల్లి మండలం మాదాపూర్ గ్రామం లో ఆదివారం బీరప్ప గొల్ల కురుమ సంఘం అధ్యక్షునిగా ఒగ్గు కృష్ణ ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఉ



పాధ్యక్షులుగా సీత భాస్కర్, కోడూరు రాజు ప్రధాన కార్యదర్శిగా శీల నాగరాజు శ్రీనివాసు కోశాధికారిగ, క్యాషియర్ గా ఇటుక పల్లి బాల శంకర్, కార్యదర్శిగా కాని గంటి బాల నరసింహా. జూకంటి వెంకటేష్ . మీరాల శేఖర్ సంయుక్త కార్యదర్శిలుగా ఒగ్గు బిక్షపతి, జూకంటి శ్రీనివాస్. సీత వెంకటేష్. యాదగిరి, కార్యవర్గ సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు

# దేశవ్యాపిత కార్మికుల సమ్మె జయప్రదం చేయాలి: కార్మిక సంఘాలు



ప్రజాకలం/ కుత్బుల్లాపూర్

కేంద్ర బిజెపి కార్పొరేట్ మతతత్వ విధానాలకు నిరసనగా ఫిబ్రవరి 16న దేశవ్యాపిత కార్మికుల సమ్మె గ్రామీణ బందును జయప్రదం చేయాలని సి ఐ టి యు ఏఐటీయూసీ ఐఎఫ్ టియు సంఘాలు పిలుపునిచ్చాయి. కార్మిక సంఘాల ఆధ్వర్యంలో ఆదివారం షాపూర్ నగర్ సిఐటియు కార్యాలయంలో కీలుకానీ లక్ష్మణ్ అధ్యక్షతన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో సిఐటియు జిల్లా అధ్యక్షులు జి అశోక్ ఏఐటియుసి జిల్లా కార్యదర్శి శ్రీనివాస్, ఐఎఫ్ టియు రాష్ట్ర నాయకులు ప్రవీణ్, ఐఎఫ్ టియు జిల్లా నాయకులు మాట్లాడుతూ... కేంద్ర బిజెపి కార్పొరేట్ మతతత్వ విధానాలను ధిక్కరిస్తూ ప్రతిఘటనకు పూనుకోవాలని కేంద్ర ప్రభుత్వ వైఫల్యాలపై ఫిబ్రవరి 16న జరిగే దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయడం కోసం అన్ని రంగాల కార్మికులను వ్యవసాయ కార్మికులను రైతులను సమ్మెలో భాగస్వామ్యం చేయడం కోసం కార్మిక వాడల్లో నివాస ప్రాంతాల్లో ప్రచారం నిర్వహించాలన్నారు. బిజెపి అధికారంలోకి వస్తే సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు కల్పిస్తామని హామీ ఇచ్చారు నేడు ఉద్యోగ కల్పన పడిపోయింది, నిరుద్యోగం గత 50 సంవత్సరాల గరిష్ట స్థాయికి చేరిందని, శ్రామికుల నిజవేతనాలు 20% తగ్గిపోయాయని తెలిపారు. ప్రపంచంలోని 125 దేశాల్లో ఆకలిలో భారత్ 111వ స్థానంలో ఉందని, బిజెపి నరేంద్ర మోడీ విధానాల వల్ల కార్పోరేట్ సంస్థల లాభాలు గరిష్ట స్థాయికి చేరాయని గుర్తుచేశారు. 2023లో పాలకులు కార్పొరేట్లకు 2.14 లక్షల బ్యాంకు రుణాలను మాఫీ చేశారు, భారత రాజ్యాంగాన్ని అందులో పొందుపరిచిన లౌకికవాదాన్ని తారుమారు చేస్తూ హిందూ రాజ్య స్థాపన లక్ష్యంగా ఆర్ఎస్ఎస్ తన ఎజెండాను ముందుకు తీసుకెళ్తుందన్నారు. నిరుద్యోగం పెరుగుదల పేదరికం ఆకలి మొదలైన కీలక అంశాలను ప్రజల దృష్టి నుండి మరల్చడానికి ఆర్ఎస్ఎస్ నేతృత్వంలోని మతతత్వ శక్తులు ఇప్పుడు రామాలయ ప్రారంభోత్సవం అక్షింతల పంపిణీ కార్యక్రమాన్ని ముందుకు తెచ్చాయి, కార్యక్రమాన్ని ఒక మతం వారు జరుపుకునే కార్యక్రమంగా ఇతరుల మనోభావాలను దెబ్బతీస్తున్నది నయా ఉదారవాద విధానాల వినాశకర ప్రభావం గురించి ఆర్ఎస్ఎస్ సంఘ పరివారం యొక్క మత విభజన కుతంత్రాలను కార్మిక వర్గంలో ఎండ కొట్టాలని కోరారు. 2024 పార్లమెంట్ ఎన్నికల్లో ప్రజా వ్యతిరేక బిజెపి ప్రభుత్వాన్ని ఓడించేందుకు శ్రామిక ప్రజలను సమాయత్తం చేయాలన్నారు. ఈపరిస్థితుల్లో కేంద్ర బీజేపీ ప్రభుత్వ కార్మిక రైతాంగ, ప్రజా వ్యతిరేక విధానాలు మతతత్వ తోరణులకు నిరసనగా ఫిబ్రవరి 16న జరుగుతున్న దేశవ్యాప్త కార్మికుల సమ్మె గ్రామీణ భారత్ బంధులో రైతులు వ్యవసాయ కార్మికులు కార్మికులు లక్షలాదిగా పాల్గొని సమ్మెను జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కార్మిక సంఘాల నాయకులు దేవదానం, రాములు లింగస్వామి, చంద్రశేఖర్ సుంకి రెడ్డి, కృష్ణా నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# ఫైనల్ మ్యాచ్ విజేతలకు బహుమతి ప్రధానోత్సవం చేసిన మంత్రి : సీతక్క




ములుగు జిల్లా ప్రతినిధి, జనవరి 28, ప్రజాకలం:–

ములుగు జిల్లా కేంద్రంలోని తంగేడు స్టేడియంలో ఆదర్శ యూత్ ఆధ్వర్యంలో నిర్వహించిన క్రికెట్ పోటీలలో ఫైనల్ మ్యాచ్ లో విన్నర్ టీం దేవగిరిపట్నం, రన్నర్ ఆఫ్ టీం ములుగు 11 జట్టులకు బహుమతులు అందించిన పంచాయతీరాజ్ మరియు స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క. ఆదివారం రోజున మండలంలోని ఇంచర్ల ఫంక్షన్ హాల్ లో జరిగిన బహుమతి ప్రదానోత్సవ కార్యక్రమానికి హాజరై మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహదపడుతాయని, క్రీడాలలో స్నేహ భావం పేంపోదుతుందనిన్నారు.

క్రిడా స్పూర్తితో క్రిడాకారులు విజయం సాదించాలని అన్నారు. క్రీడ పోటిల వలన తమ జీవితాల్లో ప్రతి పనిలో విజయం దిశగా అడుగులు వేస్తారని అన్నారు. ఈ క్రీడలకు మొదటి బహుమతి దాత ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పైడాకుల అశోక్ 20,000 రూపాయల నగదుతో పాటు మోమెంటో అందిచారు. రెండవ బహుమతి ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు బాదం ప్రవీణ్ 10,000 రూపాయల నగదులో పాటు అందించారు. మ్యాన్ అఫ్ ది సిరీస్ ములుగు జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బానోతు రవి చందర్ 5,000 రూపాయల నగదు అందించారు. మ్యాన్ అఫ్ ది మ్యాచ్ ములుగు పట్టణ కాంగ్రెస్ వర్కింగ్ అధ్యక్షులు ఎల్లవుల అశోక్ 2000 రూపాయలు అందించగా టోర్నమెంట్ మొదటి రోజు నుండి బహుమతి అందించే వరకు సహకరించిన ములుగు పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు చింతనిప్పుల బిక్షపతి, బిసి సెల్ జిల్లా అధ్యక్షులు వంగ రవి యాదవ్ ఉండగా బహుమతి ప్రధానోత్సవం లో పాల్గొన్న దేవిపట్నం జట్టు, ఆదర్శ యాత్ సభ్యులు ఉల్లేరావు సాయి, గుగ్గిల్ల సుజన్, శ్రవణ్, అఖీల్, శ్రీకాంత్ రఘు తదితరులు పాల్గొన్నారు.

## రెండేళ్ల పాటు తల్లాడ ఎస్సై

# పోగుల సురేష్ పాత్ర భేష్

- యువతకు సైబర్ నేరాలు, మాదకద్రవ్యాలపై ప్రత్యేక సదస్సులు..
- అకాలవర్షంతో ప్రజలను రేయింబవళ్ళు విధుల్లో ఉండి కాపాడిన ఎస్సై
- పోలీసు ఉన్నతాధికారుల నుండి ప్రశంసలు..





**తల్లాడ, జనవరి 28 (ప్రజాకలం న్యూస్):** శాంతిభద్రతల విషయంలో ఉక్కు పాదం మోపాడు.. అసెంబ్లీ ఎన్నికలను ప్రతిష్టంగా ఎదుర్కొన్నాడు. పేకాట, జూదం, అసాంఘిక కార్యకలాపాలను తనదైన శైలిలో అరికట్టాడు. సైబర్ నేరాలు, గంజాయి, గుట్కా వ్యసనాలకు అలవాటు పడిన వారికి అవగాహనతో పాటు సెల్ ఫోన్లు దొంగలించిన వారిని, పోయినవారిని తక్షణమే పట్టుకొని అప్పగించడంలో ప్రథమ స్థానంలో ఉన్నారు. అన్నిటికీ మించి మండలంలో ప్రశాంత వాతావరణం ఉండేందుకు అహర్నిశలు విధులు నిర్వహించి, మండల ప్రజల, ప్రజా ప్రతినిధులు, నాయకుల మన్నలను పొందారు తల్లాడ పోలీస్ సబ్ ఇన్స్పెక్టర్ పోగుల సురేష్. గత రెండు సంవత్సరాలుగా తల్లాడ పోలీస్ ఎస్ఐగా బాధ్యతలు చేపట్టాడు. నాటినుండి నేటి వరకు మండలంలో ఆయన తనదైన ముద్ర వేసుకున్నాడు. అసెంబ్లీ ఎన్నికలను మండలంలో ప్రశాంతంగా జరిగేందుకు భారీ బందోబస్తు నిర్వహించారు. మాదకద్రవ్యాల వల్ల యువత చెడిపోతుండటంతో మండలంలో అనేక గ్రామాల్లో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో అనేక అవగాహన కార్యక్రమాలు కళాజాత ద్వారా నిర్వహించారు. తల్లాడ బస్టాండ్ లో అనేక దొంగతనాలు జరిగినప్పుడు వాటిని వెంటనే చేదించి పరిష్కరించిన సందర్భాలు ఎన్నో ఉన్నాయి. అదేవిధంగా మండలంలో పేకాట, జూదం, అసాంఘిక కార్యక్రమాలు అడ్డుకట్ట వేసేందుకు రాత్రి వేళల్లో తన సిబ్బందితో గస్తీ నిర్వహించారురనడంలో ఎటువంటి సందేహం లేదు. కొంతమంది వ్యక్తులు తమ సెల్ ఫోన్లు పొరపాటున మరిచిపోయి లేకపోతే ఎవరైనా దొంగలిచ్చిన ఆ సదరు వ్యక్తి స్టేషన్లో ఫిర్యాదు చేస్తే వెంటనే వాటిని పరిశీలించి సకాలంలోనే ఆ సెల్ ఫోన్లు చేదించి వారికి ఇచ్చిన సందర్భాలు అనేకం ఉన్నాయి. అంతేకాకుండా అకాల వర్షాలు సంభవించినప్పుడు మండలంలోని పలు గ్రామాల్లో వరదలు భారీగా వచ్చి రాకపోకలకు ఇబ్బందులు కలుగుతుంటే ప్రజలు ఎవరినీ ఇళ్ళ నుంచి బయటికి రాకుండా పటిష్టమైన చర్యలు తీసుకున్నారు. ఎక్కడా కూడా చిన్న ఘటన జరగకుండా నిత్యం సిబ్బంది ద్వారా ఏర్పాట్లను పరిశీలించారు.

తల్లాడ పోలీస్ స్టేషన్ ను సుందరంగా తీర్చిదిద్దారు. స్టేషన్ లో రంగులతో పాటు స్టేషన్ ముఖద్వారంలో మార్పులు చేర్పులు చేశారు. గతంలో ఒకే ద్వారం ఉండేది దాన్ని వాస్తు ప్రకారం మార్చి తగు చర్యలు చేపట్టారు. ఈ రెండేళ్లపాటు ఎస్సై మండలంలో అనేక సమస్యలను పరిష్కరించారు. దీంతో వైరా సీఐ ఏసీపీతోపాటు పోలీస్ కమిషనర్ విష్ణు ఎస్ వారియర్ అభినందించిన సందర్భాలు ఉన్నాయి. మండలంలో ప్రధాన శాఖ పోలీస్ స్టేషన్, అటువంటి స్టేషన్ లో సమర్ధుడు ఉంటే మండలం మొత్తం ప్రశాంతంగా ఉంటుందనేది వాస్తవం. ఈ విషయంలో ఎస్ఐ సురేష్ తన మార్కును సంపూర్ణంగా ప్రదర్శించారు. విధి నిర్వహణలో ఉద్యోగంలో బదిలీలు సర్వసాధారణం కావడంతో ఆయన ఇక్కడి నుంచి ఖమ్మంకు బదిలీ అయ్యారు. అయినప్పటికీ ఆయన మార్కుతో పాటు తల్లాడ మండల ప్రజలకు చేసిన సేవా ఎప్పటికీ మర్చిపోలేరు. ఇటువంటి సమర్ధత కలిగిన ఎస్ఐకి రానున్న రోజుల్లో ఉన్నత స్థానంలో ఉండాలని ఆశిద్దాం.




# సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్తా: కోలన్



ప్రజాకలం/ కుత్బుల్లాపూర్

గాజులరామారం డివిజన్ ఎన్టీఆర్ నగర్లో బస్తీలో రోడ్లు, డ్రైనేజ్ సమస్యలపై బస్తీ కమిటీ పిలుపు మేరకు కుత్బుల్లాపూర్ నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కోలన్ హనుమంత్ రెడ్డి ఆదివారం పరిశీలించారు. అనంతరం ప్రజల రామారావు చిత్తారమ్మ దేవి టెంపుల్ వెనకాల నాలను పరిశీలించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ... త్వరలోనే ఈ ప్రాంతంలోని సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈకార్యక్రమంలో నాయకులు కమిటీ బస్తీ పెద్దలు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సిద్ధనోళ్ల సంజీవ రెడ్డి, 125 డివిజన్ ప్రెసిడెంట్ ఎండి .లాయక్, ఎన్టీఆర్ నగర్ ప్రెసిడెంట్ మోహిన్, అంజన్ కుమార్ గౌడ, శ్రీధర్ వర్మ, లాల్ మహ్మద్, గఫార్ , అజయ్, గౌస్ పాషా, సతీష్ బాబు, వెంకటేష్, చంద్ర, అబ్దుల్ రజాక్ ,అజ్మత్, ఇలియాస్, సలీం, రెహనాబేగం, బేబీ, అమీర్ తదితరులు పాల్గొన్నారు.


# మల్కాజిగిరి ఎంపీగా శంభీపూర్ రాజు పోటీ చేయాలి:పుప్పాల

ప్రజాకలం/ కుత్బుల్లాపూర్

మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎమ్మెల్సీ శంభిపూర్ రాజు మల్కాజిగిరి ఎంపీగా పోటీ చేయాలని కోరినట్లు సూరారం డివిజన్ అధ్యక్షుడు పుప్పాల భాస్కర్



పేర్కొన్నారు. ఆదివారం ఆయన నివాసంలో నియోజకవర్గ యువజన విభాగం అధ్యక్షులు దూదిమెట్ల సోమేశ్ యాదవ్, జిహెచ్ఎంసి డివిజన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు పుప్పాల భాస్కర్, పొలే శ్రీకాంత్, రుద్ర అశోక్, మర్యాదపూర్వకంగా కలిసి రాబోయే పార్లమెంట్ ఎన్నికలపై చర్చించడం జరిగింది. పార్లమెంట్ బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా శంభిపుర్ రాజు పోటీ చేయాలని కోరడం జరిగిందన్నారు. ఈ ప్రాంతంలో బీఆర్ఎస్ పార్టీకి మంచి పట్టు ఉందని వివరించారు. నాయకులు కార్యకర్తలంతా ఎంతో ఉత్సాహంగా ఉన్నారని గుర్తు చేశారు. ఆ దిశగా అధిష్టానం గుర్తించి భీఆర్ఎస్ అభ్యర్థిగా ప్రకటించాలని డిమాండ్ చేశారు.



# శివారు మున్సిపాలిటీలను మరింత అభివృద్ధి చేస్తాం : ఎమ్మెల్యే కేపీ.వివేకానంద

ప్రజాకలం/ కుత్బుల్లాపూర్

కొంపల్లి మున్సిపల్ కార్పొరేషన్ పరిధి జయభేరి ఎన్ క్లేవ్ నందు 75 లక్షల రూపాయల నిధులతో నూతనంగా చేపట్టనున్న భూగర్భ డ్రైనేజీ పనులకు కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద, కొంపల్లి మున్సిపల్ చైర్మన్ సన్న శ్రీశైలం యాదవ్ తో కలిసి శంకుస్థాపన ఆదివారం చేశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... గత రెండు పర్యాయాలు బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కోట్లాది రూపాయల నిధులతో నియోజకవర్గాన్ని ఎంతో అభివృద్ధి చేశామన్నారు. రానున్న రోజుల్లో కూడా నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేసి రాష్ట్రంలోనే ఆదర్శవంతమైన నియోజకవర్గంగా తీర్చిదిద్దుతామన్నారు. ఈకార్యక్రమంలో కొంపల్లి బిఆర్ఎస్ అధ్యక్షులు ప్రభాకర్ రెడ్డి, సీనియర్ నాయకులు లక్ష్మణ్ గౌడ్, లక్ష్మణ్, రవీందర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

# మల్లు రవిని మర్యాదపూర్వకంగా కలిసిన భూపతిరెడ్డి

ప్రజాకలం/ కుత్బుల్లాపూర్

ఢిల్లీలో తెలంగాణ రాష్ట్ర ప్రత్యేక ప్రతినిధిగా నియమించబడిన టిపిసిసి సీనియర్ ఉపాధ్యక్షులు, మాజీ ఎంపీ మల్లు రవి నేడు బాధ్యతలు స్వీకరించిన కార్యక్రమంలో టీపీసీసీ ప్రచార కమిటీ చైర్మన్ మధు యాష్కీ గౌడ్, అచ్చంపేట ఎమ్మెల్యే వంశీ కృష్ణ, వనపర్తి ఎమ్మెల్యే మేఘా రెడ్డి, జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి, నాగర్ కర్నూల్ ఎమ్మెల్యే కూచుకుల్ల రాజేష్ రెడ్డి, టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, నర్సారెడ్డి భూపతిరెడ్డి కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులతో కలిసి మల్లు రవికి శుభాకాంక్షలు తెలిపారు. ఆయా ప్రాంతాల్లో పార్టీని ప్రతిష్టపరచాలని ఆయన వీరందరికీ సూచించారని తెలిపారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో సమిష్టిగా పనిచేసి విజయం వైపు అడుగులు వేయాలని సూచించారు. దేశంలో బిజెపి ప్రజా వ్యతిరేక విధానాలు అమలు చేస్తూ ప్రజల్ని ఇతర సమస్యలపై దృష్టి మరచ్చకుండా రామాజపం అంటూ మోసం చేస్తున్నారని విమర్శించారు.



కాంగ్రెస్ పార్టీ పేదల కోసం మధ్యతరగతి ప్రజలకు మేలు చేసే సంక్షేమ పథకాలు అమలు చేస్తుందని ధీమా వ్యక్తం చేశారు.

Printed, Published and owned by **Kalakonda Ramakrishna**, Printed at M/s. Swetha Offset Printers, H.No. 2-10-92, Weekly Bazar, Boigally, Nizamabad-503001, Telangana State and Published from H.No. 2-10-92, Weekly Bazar, Boigally, Nizamabad-503001, Telangana State, Editor: **Kalakonda Ramakrishna**, RNI. Regn.No. TELTEL/2010/33275, Cell: 90109 72526, Email:prajakalam2010@gmail.com

# ప్రభుత్వ ప్రతిపాదనతో మత్స్యకారులకు మరణ శాసనం

## -తెలంగాణ ఫిషరీస్ సొసైటీ వ్యవస్థాపక అధ్యక్షులు పిట్టల రవీందర్



పెద్దపల్లి,జనవరి 28:
(ప్రజాకలం జిల్లాప్రతినిధి)

రాష్ట్రంలోని జలాశయాలన్నింటిలో సౌరశక్తి ఆధారంగా నీటిపై తెలియాడే సోలార్ విద్యుత్ ఉత్పత్తి కేంద్రాలను ఏర్పాటు చేయాలనే రాష్ట్ర ప్రభుత్వ సరికొత్త ఆలోచన రాష్ట్రంలోని మత్స్యకార కుటుంబాల భవిష్యత్తుపై మరణ శాసనం అవుతుందని తెలంగాణ ఫిషరీస్ సొసైటీ వ్యవస్థాపక అధ్యక్షులు పిట్టల రవీందర్ అన్నారు. జలాశయాలన్నింటిలో సోలార్ విద్యుత్ ఉత్పత్తి కేంద్రాలను ఏర్పాటు చేయాలనే రాష్ట్ర ఈ ప్రతిపాదనలను బెషరతుగా విరమించుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ప్రభుత్వం చేస్తున్న ఈ ప్రతిపాదనల వల్ల రాష్ట్రంలో లక్షలాదిమంది మత్స్యకారులకు ఉపాధి అవకాశాలు దెబ్బతింటాయని అన్నారు. ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఇటీవల పునరుత్పాదక ఇంధన అభివృద్ధి సంస్థ రెడ్ కో కార్యకలాపాలపై హైదరాబాదులో నిర్వహించిన సమీక్ష సమావేశం సందర్భంగా రాష్ట్రంలోని అన్ని జలాశయాలలో నీటిపై తేలియాడే సోలార్ విద్యుత్ ఉత్పత్తి కేంద్రాల ఏర్పాటుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించడాన్ని తెలంగాణ ఫిషరీస్ సొసైటీ తీవ్రంగా వ్యతిరేకిస్తున్నదని అన్నారు. తెలంగాణలోని వివిధ జలాశయాలకు చెందిన మత్స్యకార ప్రతినిధులు, తెలంగాణ ఫిషరీస్ సొసైటీ నాయకులతో కూడిన ప్రతినిధుల బృందం ఆదివారం ఎన్టీపీసీ రిజర్వాయర్లో ఏర్పాటుచేసిన ఫ్లోటింగ్ సోలార్ విద్యుత్తు ఉత్పత్తి కేంద్రాన్ని సందర్శించిన అనంతరం పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో అధ్యక్షులు పిట్టల రవీందర్ మాట్లాడుతూ గతంలో కూడా అప్పటి రాష్ట్ర ప్రభుత్వం కొన్ని ఎంపిక చేసిన జలాశయాలలో నీటిపై తేలియాడే సోలార్ విద్యుత్తు ఉత్పత్తి కేంద్రాలను నెలకొల్పాలని ప్రతిపాదించిందని అయితే అందువల్ల ఉత్పన్నమయ్యే సామాజిక,పర్యావరణ సంబంధమైన సమస్యలపై తెలంగాణ ఫిషరీస్ సొసైటీ వ్యక్తం చేసిన అభిప్రాయాలను మన్నించిన అప్పటి రాష్ట్ర ప్రభుత్వం సదరు ప్రతిపాదనలను పక్కకు పెట్టిందని గుర్తుకు చేశారు.ప్రకృతిలో అందుబాటులో ఉన్న పునరుత్పాదక ఇంధన వనరులను మానవ సంక్షేమానికి వినియోగించుకునే విషయంలో తెలంగాణ ఫిషరీస్ సొసైటీకి ఎలాంటి అభ్యంతరాలు లేనప్పటికీ రిజర్వాయర్లలో సౌర విద్యుత్తు ఉత్పత్తి కేంద్రాలను ఏర్పాటు చేయడం వల్ల మత్స్యకారుల జీవనోపాధికి తీవ్రమైన ఆటంకాలు తలెత్తే ప్రమాదాన్ని నిలువరించడం కోసం మాత్రమే తాము ఈ ప్రతిపాదనలను వ్యతిరేకిస్తున్నట్లు స్పష్టం చేశారు.రాష్ట్రంలోని సుమారు 159 రిజర్వాయర్లలో సుమారు నాలుగు లక్షల మంది మత్స్యకారులు తమ జీవనోపాధిని పొందుతున్నారని,ఈ రిజర్వాయర్లలో ఫ్లోటింగ్ సోలార్ విద్యుత్ ఉత్పత్తి కేంద్రాలు ఏర్పాటు చేయడం వల్ల ఈ మత్స్యకారుల చేపల వేటకు తీవ్రమైన ఆటంకాలు తలెత్తుతాయని, రిజర్వాయర్లలో సౌర విద్యుత్తును ఉత్పత్తి చేసేందుకు ఉపయోగించే సోలార్ ప్లేట్లు జలాశయంలోని అతి ముఖ్యమైన ప్రాంతాలలో ఆవరించి ఉండటం వల్ల ఆయా ప్రదేశాలలో చేపల వేటను నిషేధిస్తారని,ఈ పరిణామాలు మత్స్యకారుల జీవన స్థితిగతుల పైన,ఆదాయ వనరులపైన,సామాజిక భద్రతపైన ప్రతికూల ప్రభావాలను తీవ్రస్థాయిలో చూపిస్తాయని ఆయన తన ఆందోళన వ్యక్తం చేశారు.రాష్ట్రంలో ప్రజాస్వామిక పరిపాలన, ప్రజాపాలనను అందిస్తామని హామీ ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వము రాష్ట్రంలో అత్యధిక జనాభా కలిగి ఉన్న మత్స్యకార సామాజిక వర్గాలకు ఇబ్బంది కలిగించే ఇట్లాంటి ఆలోచనలు ముందుకు తీసుకు రావడం తీవ్ర అభ్యంతరకరమని ఆయన ఆక్షేపించారు. ప్రపంచంలోని అభివృద్ధి చెందిన అనేక దేశాలలో నీటిపై తేలాడే విద్యుత్ ఉత్పత్తి కేంద్రాలకు బదులుగా జలాశయాలకు అనుబంధంగా నిర్మించిన ప్రధాన కాలువలపైన సోలార్ విద్యుత్ ఉత్పత్తి కేంద్రాలను నెలకొలుపుతున్నారని,ఈ టెక్నాలజీ ఇప్పటికే అనేక దేశాలలో విజయవంతం అయ్యిందని,ఇదే పద్ధతిని తెలంగాణ రాష్ట్రంలో కూడా అనుసరించాలని ఆయన ప్రభుత్వానికి సూచించారు.తెలంగాణలోని రిజర్వాయర్లకు అనుబంధంగా సుమారు 30 వేల కిలోమీటర్ల పొడవు కలిగిన పంట కాలువలు ప్రధానా నీటి కాలువలు అందుబాటులో ఉన్నాయని,ఈ కాలువలను వినియోగించుకోవడం ద్వారా వేలాది మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి చేసేందుకు అవకాశాలు మెండుగా ఉన్నాయని సూచించారు.

రాష్ట్రంలోని రిజర్వాయర్లలో చేపల పెంపకం మీద ఆధారపడిన లక్షలాది మంది మత్స్యకారుల జీవనోపాధికి విఘాతం కలిగించే సోలార్ విద్యుత్ ఉత్పత్తి కేంద్రాల ఏర్పాటు ప్రతిపాదనను రాష్ట్ర ప్రభుత్వం ఉపసంహరించుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో కరీంనగర్ జిల్లా అధ్యక్షులు మాల కనకయ్య ముదిరాజ్,పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు పిల్లి చంద్రశేఖర్ ముదిరాజ్,జిల్లా మహిళా విభాగం కన్వీనర్ వేల్పుల సరోజన,మల్లన్న సాగర్ రిజర్వాయర్ ప్రతినిధులు దుద్దెడ గణేష్ ముదిరాజ్, మేడమైన కనకయ్య ముదిరాజ్,లోయర్ మానేరు డ్యాం రిజర్వాయర్ ప్రతినిధి అట్ల అనిల్ ముదిరాజ్, ఎల్లంపల్లి రిజర్వాయర్ ప్రతినిధి తోకల రాజేందర్ గంగపుత్ర,తదితరులు పాల్గొన్నారు.

# ఐహెచ్ఆర్సీ రాష్ట్ర ఇంచార్జ్ గా డా.వి .సురేష్ కుమార్


పెద్దపల్లి,జనవరి28:(ప్రజాకలం జిల్లాప్రతినిధి)
తెలంగాణ గ్లోబల్ ఫౌండేషన్ ట్రస్ట్ హైదరాబాద్ ఫౌండర్,చైర్మన్ డా.వి.సురేష్ కుమార్ ను ఇండియన్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ తెలంగాణ రాష్ట్ర ఇంచార్జ్ గా



నేషనల్ వర్కింగ్ ప్రెసిడెంట్ సయ్యద్ అబ్దుల్ కరీమ్ నియామకం చేశారు.ఈ మేరకు ఆదివారం వి.సురేష్ కుమార్ నియమిస్తూ నియామక పత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా నియామకపత్రం అందుకున్న డా.వి.సురేష్ కుమార్ మాట్లాడుతూ న్యాయపరమైన ప్రజ సమస్యలపై త్రికరణశుద్ధితో పోరాటం చేస్తానన్నారు.ఈ అవకాశం కల్పించిన సయ్యద్ అబ్దుల్ కరీమ్,తన నియామకానికి సహాకరించిన శ్రేయాభిలాషులకు,మిత్రులకు, నిర్వాహకులకు,పెద్దలకు సురేష్ కుమార్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# పెద్దపల్లి కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థిగా శ్యామ్ కు మద్దతు

పెద్దపల్లి,జనవరి28:(ప్రజాకలం జిల్లాప్రతినిధి)
రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో పెద్దపల్లి కాంగ్రెస్ అభ్యర్థిగా పెర్క శ్యామ్ ను ప్రకటిస్తే మద్దతుగా ఉంటామని తెలంగాణ గ్రామీణ వైద్యుల సంక్షేమ సంఘం పెద్దపల్లి జిల్లా నాయకులు ఆదివారం ప్రకటించారు.పెద్దపల్లి పార్లమెంట్



నాయకులు,టీపీసీసీ కార్యదర్శి పెర్క శ్యామ్ పెద్దపల్లి వైట్ హౌస్ లో తెలంగాణ గ్రామీణ వైద్యుల సంక్షేమ సంఘం పెద్దపల్లి జిల్లా నాయకులతో ఆదివారం సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా గ్రామీణ వైద్యులు కార్యదర్శి పెర్క శ్యామ్ కు మద్దతు ప్రకటించారు. విద్యావంతుడు,స్థానికంగా ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేసే పెర్క శ్యామ్ కు పార్టీ అధిష్టానం అవకాశం కల్పించాలని కోరారు.ఈ కార్యక్రమలో తెలంగాణ గ్రామీణ వైద్యుల సంక్షేమ సంఘం పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు గర్రెపెల్లి రాజేశం, జిల్లా కార్యనిర్వహణ అధ్యక్షులు ముస్తఫా,కోశాధికారి మంద భాస్కర్ యాదవ్,అధికార ప్రతినిధి చిప్పకుర్తి శంకర్,వైస్ ప్రెసిడెంట్ బొమ్మెన వెంకన్న,మంథని డివిజన్ అధ్యక్షులు బొద్దుల జగన్,జిల్లా వైస్ ప్రెసిడెంట్ జనగామ రవి,జిల్లా కార్యదర్శి సీపెల్లి రవీందర్,కృష్ణమాచారి తదితరులు పాల్గొన్నారు.

# ఆదర్శవంతమైన గ్రామం “సుల్తాన్ పూర్”

- రాష్ట్ర ఐటీ,పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు
- జీపి భవనం నుంచి శివపల్లి వరకు బిటి రోడ్డు నిర్మాణానికి నిధుల మంజూరుకు కృషి
- ఎన్నికల వరకే రాజకీయాలు, ప్రస్తుతం ప్రజా అభివృద్ధి,సంక్షేమంపైన ప్రధాన దృష్టి
- గత ప్రభుత్వం రూపొందించిన మంచి పాలసీలను కొనసాగిస్తాం
- రైతులను ఆయిల్ పామ్ వంటి ప్రత్యామ్నాయ పంటల సాగు వైపు ప్రోత్సహించాలి
- యువత కోసం జిల్లా కేంద్రాల్లో నైపుణ్యం శిక్షణ కేంద్రాల ఏర్పాటుకు ప్రణాళికలు
- ఎలిగేడు మండలంలో సుల్తాన్ పూర్ గ్రామంలో పర్యటించి పలు కార్యక్రమాల్లో పాల్గొన్న రాష్ట్ర ఐటీ,పరిశ్రమల శాఖ మంత్రి



ఎలిగేడు,జనవరి 28:(ప్రజా కలం ప్రతినిధి)సుల్తాన్ పూర్ గ్రామం మంచి అభివృద్ధి సాధించి మిగిలిన గ్రామాలకు ఆదర్శవంతంగా నిలిచిందని, పట్టుదలతో వివిధ రంగాలలో మంచి పురోగతి సాధించడం అభినందనీయమని రాష్ట్ర ఐటీ,పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు అన్నారు.ఆదివారం రాష్ట్ర ఐటీ,పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు ఎలిగేడు మండలం సుల్తాన్ పూర్ గ్రామంలో పర్యటించి 36 లక్షల రూపాయలతో నిర్మించిన గ్రామపంచాయతీ భవనాన్ని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు,ఎమ్మెల్సీ టి.భాను ప్రసాద్ రావు లతో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా రాష్ట్ర ఐటీ,పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు మాట్లాడుతూ,జాతీయస్థాయిలో అనేక అవార్డులు సాధించి ఆదర్శవంతంగా నిలిచిన సుల్తాన్ పూర్ గ్రామ పంచాయతీ పాలక మండలికి,గ్రామ ప్రజలకు ప్రత్యేక అభినందనలు తెలిపారు.వ్యవసాయ రంగంలో మంచి అభివృద్ధి సాధించారని, పాఠశాలల్లో సైతం కిచెన్ గార్డెన్ ఏర్పాటు చేసి విద్యార్థులకు మంచి పౌష్టికాహారం అందిస్తున్నారని,రీడింగ్ రూమ్ ఏర్పాటు చేసి అందరూ చదివేలా చర్యలు తీసుకోవడం వంటి మంచి కార్యక్రమాలను అమలు చేస్తూ సుల్తాన్పూర్ ఆదర్శంగా నిలుస్తుందని మంత్రి అన్నారు.పెద్దపల్లి ఎమ్మెల్యే పట్టుదల ఉన్న వ్యక్తి అని,పెద్దపల్లి అభివృద్ధి కోసం ఎంత రాత్రివరకైనా వేచి ఉండి అధికారులతో మాట్లాడి పనులు సాధించగలుగుతారని పేర్కొన్నారు. గ్రామపంచాయతీ భవనం నుంచి శివపల్లి వరకు నాలుగు కిలోమీటర్ల మేర బీటీ రోడ్డు నిర్మాణానికి అవసరమైన నిధులు పంచాయతీరాజ్ శాఖ మంత్రితో మాట్లాడి మంజూరు చేసేలా కృషి చేస్తానని తెలిపారు.భూ సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం ప్రణాళికలు రూపొందిస్తుందని అన్నారు.


ఎన్నికల వరకే రాజకీయాలు ఉంటాయని తరువాత ప్రజా సంక్షేమం, అభివృద్ధిపై దృష్టి సారించి పాలన అందిస్తున్నామని,గత ప్రభుత్వం రూపొందించిన మంచి పాలసీలను తప్పనిసరిగా కొనసాగిస్తామని మంత్రి పేర్కొన్నారు.నూతన ప్రభుత్వం ఏర్పడిన రెండు రోజులలోనే రెండు గ్యారెంటీ పథకాలను అమలు చేశామని,మహాలక్ష్మి పథకం కింద ఉచిత బస్సు ప్రయాణం ద్వారా ఇప్పటివరకు మహిళలకు 10 కోట్ల జీరో టికెట్స్ జారీ చేశామని,ఉచిత బస్సు ప్రయాణం వల్ల మహిళా సాధికారత సాధ్యమవుతుందని అన్నారు.రాజీవ్ ఆరోగ్యశ్రీ పరిమితిని 5 లక్షల నుంచి 10 లక్షలకు పెంచామని,మిగిలిన గ్యారెంటీ పథకాలను సైతం తప్పనిసరిగా అమలు చేస్తామని,పథకాల అమలు విషయంలో ఎవరికీ ఎలాంటి అనుమానాలు ఉండాల్సిన అవసరం లేదని మంత్రి తెలిపారు.పాలనలో భాగంగా ప్రజల మేలు కొరకు ఇతరులు చేసే సూచనలు తప్పనిసరిగా పాటిస్తామని,ఇటీవల నిర్వహించిన విదేశీ పర్యటనలో సైతం పారిశ్రామికవేత్తలు గత ప్రభుత్వం పాటించిన పాలసీలు కొనసాగిస్తారా లేదా అని అనుమానం తెలియజేసినప్పుడు, తప్పనిసరిగా రాష్ట్ర అభివృద్ధి ధ్యేయంగా మంచి పాలసీలను కొనసాగిస్తామని స్పష్టం చేశామని మంత్రి అన్నారు.ప్రస్తుత ప్రభుత్వానికి రాష్ట్ర అభివృద్ధి మాత్రమే ముఖ్యమని,ఎలాంటి బేషజాలు లేకుండా ప్రజా సంక్షేమ పాలనే ధ్యేయంగా ప్రభుత్వం పనిచేస్తుందని అన్నారు.జిల్లాలో రైతులు లాభదాయక పంటల సాగు దిశగా దృష్టి సారించాలని,ఆయిల్ పామ్ వంటి ప్రత్యామ్నాయ పంటల సాగు వైపు రైతులను ప్రోత్సహించాలని మంత్రి వ్యవసాయ శాఖ అధికారికి సూచించారు. ఐటీ పరిశ్రమలను ఆహ్వానించి,వాటి ఏర్పాటు జరిగే దిశగా అవసరమైన కృషి చేస్తామని,పరిశ్రమలు ఏర్పాటు దిశగా సైతం ప్రభుత్వం ప్రణాళికలు రూపొంది స్తుందని మంత్రి తెలిపారు.పెద్ద పెల్లి జిల్లాలో వ్యవసాయధారిత పరిశ్రమల ఏర్పాటును ప్రోత్సహిస్తున్నా మని, ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ల ఏర్పాటుకు కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు అందించే సబ్సిడీలను వినియోగించుకుని రైతులు సైతం చిన్న, చిన్న పరిశ్రమలు ఏర్పాటు చేసుకోవాలని మంత్రి సూచించారు.రాష్ట్రంలో ఏర్పాటు చేసే పరిశ్రమలలో మన యువకులకు ఉపాధి అవకాశాలు లభించేందుకు వారికి అవసరమైన నైపుణ్యాలను అందించే దిశగా,జిల్లా కేంద్రాలలో స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ల ఏర్పాటుకు ప్రణాళికలు రూపొందిస్తున్నా మని అన్నారు.జనవరి నెలలో సర్పంచుల పదవి కాలం ముగుస్తుందని,కరోనా కారణంగా అనేక సవాలు ఎదురవుతూ నిధుల సమస్య వచ్చినప్పటికీ సర్పంచులు పంచాయతీ పాలనలో గత 5 సంవత్సరాల పాటు మంచి కృషి చేశారని మంత్రి అన్నారు.కార్యక్రమంలో పాల్గొన్న స్థానిక ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు మాట్లాడుతూ,రైతులు అధికంగా సుల్తాన్పూర్ గ్రామంలో ఉంటారని ఇక్కడ వ్యవసాయ పనులు నిరంతరం జరుగుతాయని బాగా పంట పండుతుందని,అన్ని రంగాలలో గ్రామం మంచి అభివృద్ధి సాధించిందని అన్నారు.సుల్తాన్పూర్ పాత రోడ్డు బీటీ రోడ్డు వేయాలని,అదేవిధంగా గ్రామపంచాయతీ నుంచి శివ పల్లి వరకు రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని ఎమ్మెల్యే మంత్రిని కోరారు.కార్యక్రమంలో పాల్గొన్న శాసనమండలి సభ్యులు టి.భాను ప్రసాద్ రావు మాట్లాడుతూ,పెద్దపల్లి జిల్లాలో సైతం ఐటి పరిశ్రమల అభివృద్ధి జరిగే విధంగా మంత్రి చొరవ తీసుకుని,స్థానిక యువతకు ఉపాధి లభించేలా పెద్దపల్లికి పరిశ్రమలు తీసుకుని రావాలని కోరారు.పెద్దపల్లి జిల్లాలో త్రాగునీరు విద్యుత్ సమస్యలు లేవని ఇక్కడి ప్రజలు సైతం విద్యావంతులని,పరిశ్రమల ఏర్పాటుకు అన్ని వర్గాల ప్రజల నుంచి సంపూర్ణ సహకారం అందుతుందని అన్నారు.గతంలో ప్రారంభించిన మంచి పాలసీలను ముందుకు తీసుకుని వెళ్లాలని గ్రామ అభివృద్ధికి మరింత పటిష్టమైన చర్యలు తీసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణ శ్రీ,జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ఆదిరెడ్డి,జిల్లా పంచాయతీ అధికారి చంద్రమౌళి,జిల్లా ఉపాధి అధికారి వై.తిరుపతిరావు,గ్రామ సర్పంచ్ ఏ వెంకటేశ్వరరావు,ఇతర ప్రజా ప్రతినిధులు,సంభందిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ ఆలోచనా విధానం నేటి తరానికి ఆదర్శప్రాయం

-రాష్ట్ర ఐటి,శాసనసభా వ్యవహారాల శాఖా మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు

- మంత్రి,ఎమ్మెల్యేల చేతులమీదుగా అంబేద్కర్ విగ్రహాం ఆవిష్కరణ

పెద్దపల్లి,జనవరి28:(ప్రజాకలం జిల్లాప్రతినిధి) రాజ్యాంగ నిర్మాత,భారతరత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఆలోచనా విధానం నేటి తరానికి ఆదర్శప్రాయమని రాష్ట్ర ఐటి,శాసనసభా వ్యవహారాల శాఖా మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు,పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణా రావు అన్నారు.పెద్దపల్లి మండలం కుర్మపల్లిలో ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం ఆద్వర్యంలో ఏర్పాటు చేసిన అంబేద్కర్ విగ్రహాన్ని రాష్ట్ర మంత్రి శ్రీధర్ బాబు,ఎమ్మెల్యే విజయరమణా రావు తో కలిసి ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ బాల్యం నుండి వివక్షను ఎదుర్కొంటూ భారతదేశ ప్రజాస్వామ్య వ్యవస్థలో అత్యంత





కీలకమైన రాజ్యాంగాన్ని రూపొందించే స్థాయికి ఎదిగిన బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించడం తమ అదృష్టంగా భావిస్తున్నట్లు తెలిపారు.సమాజంలో అస్పృశ్యతను నివారిర్చడం నుండి మానవ సమాజాన్ని సమైక్యం చేయడంలో కీలక పాత్ర పోషించారన్నారు.న్యాయవాదిగా,ఆర్థిక శాస్త్రవేత్తగా,రాజకీయ నేతగా,సంఘసంస్కర్తగా విభిన్న పాత్రలు పోషించిన మహా నాయకుడు అంబేద్కర్ అని కొనియాడారు.ఈ కార్యక్రమంలో రామగుండం ఎమ్మెల్యేలు మక్కన్ సింగ్,ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మన్,ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం జాతీయ ఉపాధ్యక్షులు మామిడిపల్లి బాపయ్య,రాష్ట్ర అధ్యక్షుడు కాడారం వినయ్ కుమార్,రాష్ట్ర ఉపాధ్యక్షులు మైస రాజేష్,రాష్ట్ర ప్రదాన కార్యదర్శి మేటి మహేష్,రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బొంకూరి మధు,దేగరి రాజు,రాష్ట్ర నాయకులు బాపణపల్లి ప్రమోద్ కుమార్,జిల్లా అధ్యక్షుడు లంక సదయ్య,సీపీఐ జిల్లా కార్యదర్శి తాండ్ర సదానందం,టీపీసీసీ కార్యదర్శి పెర్క శ్యామ్,దొమ్మటి సదానందం,ఎస్సీఎస్టీ జర్నలిస్టు సంఘం రాష్ట్ర ప్రదాన కార్యదర్శి ఆరెల్లి మల్లేశ్,కాంపెల్లి సతీష్,జిల్లా కో కన్వీనర్ ఇండిబిల్లి రవీందర్ కుమార్,మాటూరి దుర్గయ్య, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజారోగ్యానికి ప్రభుత్వం పెద్దపీట

## – ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

రుద్రంగి, జనవరి 28,(ప్రజాకలం ప్రతినిధి) ప్రజా ఆరోగ్యానికి రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని ప్రభుత్వ విప్ వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ అన్నారు. ఆదివారం రుద్రంగి మండల కేంద్రంలో పల్లె దవాఖానాలు, షెడ్యూలు కులాల బాలుర వసతి గృహంలో డైనింగ్ హాల్ లైబ్రరీ ల్యాబ్ లను, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో డైనింగ్ హాల్ లను స్థానిక నాయకులతో కలిసి ఆది శ్రీనివాస్ ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. రుద్రంగి మండల కేంద్రంతో పాటు వేములవాడ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తానని, రాష్ట్ర ప్రభుత్వం ప్రజా ఆరోగ్యం పై ప్రత్యేక దృష్టి పెట్టిందని అందులో భాగంగా ఆరోగ్యశ్రీ పథకాన్ని రూ. 10 లక్షలకు పెంచడం జరిగిందని అన్నారు. ప్రజలందరూ పల్లె దవాఖానాలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఏమైనా సమస్యలు ఉంటే వెంటనే తన దృష్టికి తీసుకురావాలని తద్వారా సత్వర పరిష్కారం లభిస్తుందన్నారు. హైదరాబాదులో నిన్నటి రోజు కలికోట సూరమ్మ చెరువు ప్రాజెక్టుపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిధులు విడుదలకు హామీ ఇచ్చారని త్వరలోనే పనులు ప్రారంభం అవుతాయని తెలిపారు.. ఈ నెల 31 తో పంచాయతీ పాలకవర్గం పదవీకాలం ముగిస్తున్నందున గ్రామ పంచాయితీ పాలకవర్గంతో పాటు పంచాయతీ సిబ్బందిని సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ గంగం స్వరూప మహేష్, జడ్పిటిసి గట్ల మీనయ్య, సెస్ డైరెక్టర్ ఆకుల గంగారాం, సర్పంచ్ తర్రే ప్రభాలత మనోహర్, బీసి సెల్ మండల అధ్యక్షుడు గంది నారాయణ, ఎంపిడీవో



శంకర్, పంచాయితీ కార్యదర్శి రాందాసు నాయకులు ఎర్రం గంగనర్సయ్య, పల్లి గంగాదర్, సామ మోహన్ రెడ్డి, పిడుగు లచ్చిరెడ్డి, గంధం మనోజ్, ఎర్రం అరవింద్ మరియు వార్డు సభ్యులు, ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# మాజీ సర్పంచ్ కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎమ్మెల్యే

జగిత్యాల జిల్లా ప్రతినిధి,జనవరి28,(ప్రజా కలం)
జగిత్యాల నియోజకవర్గం బీర్పూర్ మండల తాళ్ళ ధర్మారం గ్రామ మాజీ సర్పంచ్



ఏనుగు ఎల్లారెడ్డి ప్రమాదవశాత్తు బావి లో పడి మరణించగా ఆదివారం జగిత్యాల ప్రభుత్వ ఆసుపత్రిలో వారి కుటుంబ సభ్యులను జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. వారి వెంట మండల పార్టీ అధ్యక్షుడు నారపాక రమేష్, సర్పంచుల ఫోరం అధ్యక్షులు మహిపాల్ రెడ్డి,తక్కల పల్లి సర్పంచ్ జైపాల్ రెడ్డి,నాయకులు నర్సింగా పూర్ శేకర్ రెడ్డి,గంగారెడ్డి,భుమేష్, పులి మల్లేశం గౌడ్,తదితరులు ఉన్నారు.